# నింగికేగిన నవరస నటనా సార్వభౌముడు

ఆరు దశాబ్దాల సుదీర్ఘ సినీ ప్రస్థానంలో 777 సినిమాల్లో నటించి, తెలుగు ప్రేక్షకుల మది గెలిచిన కైకాల సత్యనారాయణ ఇక లేరు అన్న వార్త సినీ అభిమానుల గుండెలను పిండేస్తున్నది. ప్రతినాయకుడు, సహాయ నటుడు, కథానాయకుడు, హాస్య నటుడు లాంటి ఏ పాత్రలోనైనా జీవించగల వైవిధ్యభరిత నట ప్రతిభ కైకాల స్వంతం. పౌరాణిక, జానపద, సాంఘిక, చారిత్రక పాత్రల్లో ఎలాంటి భూమికనైనా అతి సులభంగా పండించగల నట నైపుణ్యం ఆయనకే ప్రత్యేకం. 1996లో 11వ లోకసభలో తెదేపా నుంచి పార్లమెంటు సభ్యుడిగా మచిలీపట్నం నుంచి ప్రాతినిధ్యం వహించి రాజకీయ నాయకుడిగా కూడా సేనలందించారు.

## బాల్యం, విద్యాభ్యాసం:

కైకాల సత్యనారాయణ 25 జూలై 1935న కృష్ణా జిల్లా (ఆంధ్రప్రదేశ్) కౌతారం గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్యను గుడ్లవల్లేరులో, ఇంటర్మీడియట్‌ను విజయవాడలో, డిగ్రీని గుడివాడలో పూర్తి చేసిన కైకాల 10 ఏప్రిల్ 1960న నాగేశ్వరమ్మను వివాహమాడారు.

## సినీ రంగ ప్రవేశం, ప్రస్థానం:

1959లో "సిపాయి కూతురు" సినిమాతో సినీరంగ ప్రవేశం చేసిన కైకాల సత్యనారాయణ ముఖ వర్చస్సు యన్‌టిఆర్‌ను పోలి ఉండడంతో ఆయనకు డూప్‌గా పలు సినీమాల్లో రాణించారు. 1960లో యన్‌టిఆర్ ఇచ్చిన అవకాశంతో "అపూర్వ సహస్ర సిరచ్ఛేద చింతామణి" సినిమాలో చక్కటి పాత్రలో నటించారు. విఠలాచార్య దర్శకత్వంలో "కనక దుర్గ పూజా మహిమ" సినిమాలో నటించి మెప్పించారు. రామా ఫిలిమ్ ప్రొడక్షన్స్ స్థాపించిన కైకాల "కొమ్మ సింహం"(1990), "బంగారు కుటుంబం"(1994), "ముద్దుల మొగుడు"(1997), "ఇద్దరు దొంగలు" లాంటి సినిమాలను నిర్మించి తన సత్తా చాటుకున్నారు.

యస్. వి. రంగారావు తరువాత అంతటి మహా నటుడుగా కైకాల బహువిధ పాత్రలకు జీవం పోశారు. "యమగోల", "యమలీల" చిత్రాల్లో యముడి పాత్రలో ఇమిడిపోయి ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్రను వేశారు. రావణుడు, కృష్ణుడు, దుర్యోధనుడు లాంటి పాత్రల్లో యన్‌టిఆర్ తరువాత అంతటి ప్రజాధరణ పొందిన నటుడిగా పేరొందారు. "సిరిసిరి మువ్వ, లవకుశ, ప్రేమ్‌నగర్, తాత మనుమడు, నిప్పులాంటి నిజం, జీవన జ్యోతి, సెక్రటరీ, దాన వీర శూర కర్ణ, శుభ లేఖ, గ్యాంగ్ లీడర్, ఘటోత్కచుడు, సమల సింహా రెడ్డి, మురారీ, పాండవవనవాసం, నర్తనశాల, శ్రీ కృష్ణ పాండవీయం, మానవుడు దానవుడు, అడవి రాముడు" లాంటి అనేక విజయవంతమైన సినిమాల్లో తన నటనను రుచి చూపారు.

కైకాల సుదీర్ఘ సినీ ప్రస్థానంలో 28 పౌరాణిక, 51 జానపద, 09 చారిత్రక, వందల సాంఘీక సినిమాల్లో నటుడిగా రుజువు చేసుకున్నారు. దాదాపు 200 మంది దర్శకులతో పనిచేసిన కైకాల నటించిన సినిమాల్లో 223 సినిమాలు శతదినోత్సవాలను జరుపుకోవడం, 59 సినిమాలు అర్థ శతదినోత్సవాలు, 10 సినిమాలు సంవత్సరానికి పైగా ఆడడం జరిగింది.

## కైకాలకు అరుదైన పురస్కారాలు:

2017లో జీవన సాఫల్య నంది పురస్కారం, 1994లో "బంగారు కుటుంబం" ఉత్తమ సినిమా అవార్డు, 2011లో రఘుపతి వెంకయ్య అవార్డు, యన్‌టిఆర్ విజ్ఞాన ట్రస్ట్ అవార్డులతో పాటు "నటశేఖర", "కళాప్రపూర్ణ", "నవరస నటనా సార్వభౌమ" లాంటి బిరుదులు పురజనుల నుంచి స్వంతం చేసుకున్నారు.

87-ఏండ్ల కైకాల అనారోగ్యంతో 23 డిసెంబర్ 2022న హైదరాబాదులోకి తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలకు జన్మనిచ్చిన కైకాల అనంత లోకాలకు పయనం కావడం తెలుగు సినీమా తల్లికి తీరని లోటు. అజాతశత్రువు అభినవ యముడిగా ఖ్యాతి గాంచిన కైకాల సత్యనారాయణ వ్యక్తిత్వం విలక్షణం. ఏది ఏమైనా దిగ్గజ సినీ నటుడిని కోల్పోవడం బాధాకరం. ఎదిగిన కొద్ది ఒదిగే మనస్తత్వం స్వంతం చేసుకున్న కైకాల జీవితం నేటి తరం సినీ నటీనటులకు దారి దీపం, అనుసరణీయం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# తీవ్ర అల్పపీడనంగా మారిన అల్పపీడనం

**-ఈ నెల 24 నుంచి దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమల్లో వర్షాలు**

అమరావతి డిసెంబర్ 23(ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తూర్పు భూమధ్య రేఖా ప్రాంతం, హిందూ మహాసముద్రానికి ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతోన్న అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా మారింది. ఇది వాయవ్య దిశగా పయనిస్తూ గురువారం నాటికి నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడనుంది. ఈ నెల 24 నుంచి దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉత్తర కోస్తాంధ్రలో పొడి వాతావరణం ఉంటుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది.అనంతరం ఆ వాయుగుండం పశ్చిమ నైరుతి దిశగా కదులుతూ శ్రీలంక మీదుగా కొమరిన్ ప్రాంతం వైపు వెళ్లే అవకాశం ఉందని వెల్లడించింది . దీని ప్రభావం ఏపీపై నామమాత్రంగానే ఉండనుంది. మరోవైపు రాష్ట్రంపైకి ఈశాన్య, ఆగ్నేయం నుంచి వీస్తున్న గాలుల వల్ల రాష్ట్రంలో పొగమంచు కొనసాగనుంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా క్షీణిస్తుండడంతో చలి ప్రభావం అధికంగా ఉంటోంది. రాష్ట్రంలో అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో 6 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొంటుందని ఐఎండీ పేర్కొంది.

# దేశంలో మరిన్ని విప్లవాత్మక మార్పులు తెస్తాం: ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్ డిసెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బీఆర్ఎస్ ప్రకటించినప్పటి నుంచే దేశవ్యాప్తంగా ఒక చర్చ మొదలైందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులు, ఆశీర్వాదంతోనే బీఆర్ఎస్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దేశంలో మరిన్ని విప్లవాత్మక మార్పులు తెస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఏ కార్యక్రమం చేపట్టినా పేదల మేలు కోసమేనని చెప్పారు. నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఎమ్మెల్యేలు గణేశ్ గుప్తా, జీవన్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్సీ కవిత పంపిణీ చేశారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ.లక్షా 116 సాయం అందిస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటి కార్యక్రమాలు అమలవుతున్నాయా అని ప్రశ్నించారు.గతంలో కరెంటు కోసం ఎన్నో బాధలు పడ్డామని, ఇవాళ తెలంగాణలో కరెంటు పోతే ఒక వార్త అని చెప్పారు. నిజామాబాద్‌ను అద్భుతనగరంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. నగరంలో పాత భవనాల కూల్చివేసి ప్రజా ప్రయోజన కట్టడాలు నిర్మిస్తామన్నారు. పాత బస్టాండ్‌ను తొలగించి రైల్వేస్టేషన్ దగ్గర నూతన నిర్మిస్తామన్నారు. పాత కలెక్టరేట్ స్థానంలో కళాభారతిని, మైనార్టీల కోసం హజ్‌హౌస్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నగరం నలుమూలలా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బీజేపీ నాయకులు ప్రజలను అనవసరంగా ఆగమాగం చేయొద్దని హితవు పలికారు.

# మౌలిక సదుపాయాల కల్పనలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ



హైదరాబాద్ డిసెంబర్ 23(ఎక్స్ ప్రెస్ న్యూస్); పట్టణీకరణ అనేది ఆర్థికాభివృద్ధిని నడిపించే ఇంజన్ గా ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం అతివేగంగా ఆర్థిక రూపాంతరణ చెందుతూనే దేశంలో శరవేగంగా పట్టణ రూపం దాలుస్తూ ఉన్న రాష్ట్రాలలో ఒకటిగా ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో పట్టణ జనాభాలో అత్యధిక పెరుగుదల నమోదవుతున్నది. ఈ నేపథ్యంలో పట్టణ ప్రగతి ప్రణాళికాబద్ధంగా జరగాల్సిన అవసరాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సి. ఆర్ గారి ఆదేశంతో ప్రస్తుత అవసరాలే కాకుండా భవిష్యత్ అవసరాలను సైతం దృష్టిలో పెట్టుకొని కొత్త మున్సిపల్ చట్టాన్ని తెచ్చింది. పట్టణాలలో అభివృద్ధి కోసం "పట్టణ ప్రగతి" అనే కార్యక్రమం చేపట్టింది. మున్సిపాలిటీలకు ప్రతి నెల ఠంచన్ గా నిధులు విడుదలవుతున్నాయి. ప్రతిఇంటికి నల్లా నీటిని అందించేందుకు అర్బన్ భగీరథ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. పచ్చదనం పెంపుదల కోసం మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కోసం కేటాయిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం పట్టణాభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తూ మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నది. పట్టణ స్థానిక సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించి తద్వారా మెరుగైన సేవలను అందిస్తున్నది.

### సమీకృత వెజ్- నాన్ వెజ్ మార్కెట్లు

పట్టణ స్థానిక సంస్థలలో నివసించే ప్రజలకు తాజా కూరగాయలు, పండ్లు , పూలు , మాంస ఉత్పత్తులు ఒకే స్థలంలో పరిశుభ్రమైన వాతావరణంలో లభించేలా సమీకృత వెజ్ ? నాన్ వెజ్ మార్కెట్లను నిర్మించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.సి.ఆర్ గారి విజన్ మేరకు ప్రభుత్వం 500 కోట్లతో నిర్మాణాలను తలపెట్టింది. ఈ మార్కెట్ల నిర్మాణాల ద్వారా స్థానికంగా అభివృద్ధి అవకాశాలతో పాటు ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి. సులభంగా యాక్సెస్ చేయగల సైట్లలో నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వం 144 పట్టణ స్థానిక సంస్థలలో వెజ్ ? నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణాలకు టెండర్లు పిలిచింది. ఏడు ప్రాంతాలలో నిర్మాణం పూర్తి కాగా 125 చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి.

వైకుంఠధామం

మరణించిన వారి అంత్యక్రియలు గౌరవప్రదంగా జరగాలని ప్రస్తుతం ఉన్న స్మశాన వాటికలను మెరుగుపరచి అదనపు సౌకర్యాలు కల్పించి వైకుంఠధామాలుగా అభివృద్ధి పరచాలని నిర్ణయించి 200 కోట్ల ఖర్చుతో నిర్మాణాలను చేపట్టాలని 453 ప్రాంతాలను గుర్తించింది. ప్రస్తుతం 296 పనులు పూర్తి కాగా 145 పనులు పురోగతిలో ఉన్నాయి దేశంలో ఎక్కడా లేనివిధంగా వైకుంఠధామాల నిర్మాణంతో మరణించిన వారి బంధువులకు విశ్రాంతి తీసుకోవడంలో ఇబ్బందులు తొలగిపోయి దహన సంస్కారాలకు మంచి సౌకర్యాలు ఏర్పడ్డాయి.

### వైకుంఠ రథం

చనిపోయిన వారిని తీసుకువెళ్లడానికి 138 పట్టణ స్థానిక సంస్థలకు 174 వైకుంఠరథాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

### మురుగు నీటి నిర్వాహణ

రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో 430 కోట్ల రూపాయలు 139 ఈజీవఇ-జీశ్రీ రాశ్రీబీటణవ ఙతీవజీబివనిబి ఖశ్రీజీనిబిబ నిర్మించాలని సంకల్పించి 22 పనులు పూర్తిచేయగా . మరో 18 అతి త్వరలో పూర్తవుతాయి. మిగితా 101 పురోగతిలో ఉన్నాయని మార్చి 2023 నాటికి పూర్తి చేసేలా పనులు జరుగుతున్నాయి. జాతీయ స్థాయి పారిశుద్ధ్య నిర్వహణలో తెలంగాణ రాష్ట్రం స్వచ్ఛ సర్వేక్షణ్ 2022-23 సంవత్సరానికి గాను 19 అవార్డులను ఇండియా స్వచ్ఛ్ లీగ్ విభాగంలో 3 అవార్డులు సొంతం చేసుకొని యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది.టీఎస్ బీపాస్ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత పట్టణాల్లో ఇండ్ల నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరం అయింది. స్థల విస్తీర్ణం 75 చదరపు గజాల వరకు ఉంటే, ఆ ఇంటి నిర్మాణానికి అనుమతి అవసరంలేదు. 75 గజాల నుండి 600 చదరపు గజాల విస్తీర్ణం ఉన్న వారు స్వీయ ధృవీకరణతో సింగిల్ విండో ద్వారా ఆన్ లైన్ లో అనుమతులు పొందవచ్చు.

### జఃః లలో పారిశుద్య వాహనాలు

పట్టణ స్థానిక సంస్థలలో ప్రస్తుతము 2548 పారిశుద్ధ్య వాహనాలలోఉండగా మరో 2254 కొత్త వాహనాల కొనుగోలు చేయడమైనది. పట్టణ స్థానిక సంస్థలలో ప్రభుత్వం పచ్చదనానికి ప్రాధాన్యతనిచ్చి1007 నర్సరీల ఏర్పాటుతో పాటు 2021-22 లో264 లక్షల మొక్కలు 2022-23 లో ఇప్పటి వరకు 248 లక్షల మొక్కలు నాటారు. 3456 పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటుచేసి 33.82 లక్షల మొక్కలను అందులో నాటారు. 1208 కి.మీ ల మేర మల్టీలెవల్ అవెన్యూ ప్లాంటేషన్ ను చేపట్టడమైనది. 10 % గ్రీన్ బడ్జెట్ క్రింద మూడేళ్లలో 775 కోట్లు కేటాయించడం జరిగింది. జిల్లా కేంద్రంలో 20 ఎనిమల్ కేర్ సెంటర్స్ , మున్సిపాలిటీలలో 368 ఓపెన్ జిమ్ లను 772 క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయబడ్డాయి.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా కరుణామయుని జనన వేడుకలు



ఖమ్మం, డిసెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): క్రిస్మస్ వేడుకను ఖమ్మం నగరంలోని "స్మార్ట్ కిడ్జ్" పాఠశాల యందు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో పూరిపాక సెట్టింగు నిర్వహించి "ఏసుక్రీస్తు" జన్మ వృత్తాంతం వివరించే విధంగా విద్యార్థులు ప్రదర్శించారు. మేరీ మాత శాంతా క్లాజా దేవదూతలు తదితర వేషాధరలతో విద్యార్థులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ ట్రీ ఏర్పాటు చేసి క్రిస్మస్ తాతయ్య శాంతా క్లాజా చిన్నారులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య క్రిస్మస్ కేక్ పాఠశాల చిన్నారులతో కట్ చేయించారు.

ఈ సందర్భంగా చిన్నారులు ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ఏసుక్రీస్తు బోధనలు మంచి వైపు అడుగులు వేసే విధంగా శాంతి బోధించే ఆయన సూక్తులు ఎంతో ఆదర్శనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మరి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.






# ప్రధాని మోడీ ముద్ర లోన్లుతో అభివృద్ధికి బాటలు

**- ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్**



అంబేద్కర్ కోనసీమ జిల్లా డిసెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );స్వర్ణకార సోదరులకు ముద్ర లోన్ కింద ఇండియన్ బ్యాంక్ సహకారంతో బంగారు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినము సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణు మాధవ్ కృషితో మండపేట స్వర్ణకార సోదరులు వారి మెరుగైన జీవన సాగించడానికి వారి ఆర్థిక అభివృద్ధి నిమిత్తం 100 గ్రాములు బంగారు బిస్కెట్లు ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ పి ఎస్ ఎస్ సుధాకర్ రావు మండపేట బ్రాంచ్ మేనేజర్ బీవీ ఫణి రవీంద్ర ఇండియన్ బ్యాంక్ ద్వారా 100 గ్రాములు బంగారు బిస్కెట్లు పీఎం ముద్ర కిషోర్ యోజన లోన్ కింద పంపిణీ చేయడం జరిగింది మొత్తం 50 మంది లబ్ధిదారులకు గాను రెండు కోట్ల 25 లక్షల రూపాయలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముద్ర కిషోర్ యోజన కింద లోన్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గారైన కర్రి వేణుమాధవ్ సభా అధ్యక్షత వహించారు. ముఖ్యాతిథిలుగా మండపేట ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కుమారుడు వైఎస్ఆర్ సిపి యువజన నాయకులు తోట పృథ్వి మరియు మండపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పతివాడ నూక దుర్గారాణి గారు విచ్చేశారు ఈ సభా కార్యక్రమాన్ని మండపేట స్వర్ణకార సంఘం అధ్యక్షులు నరిగిరి కృష్ణ కుమార్ గారు మరియు మండపేట స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి లంగోజు కృష్ణమోహన్ నిర్వహించారు ఆత్మీయా అతిదులుగా వెదురుపర్తి నారాయణరావు నరిగిరి బాపయ్య టేకి శ్రీను దార్ల శ్రీనివాస్ , డాక్టర్ తణుకు జయ చంద్ర ప్రసాద్, వెదురుపర్తి శ్రీనివాసరావు వెల్ల నాగేశ్వరావు పట్నాలు రుద్రయ్య చారి విన్నకోట రాధాకృష్ణ ప్రసాద్ త్రిపురారి సోమశేఖర్ నవర రవికుమార్ ఒంపోలు పోలరాజు స్వర్ణకార మరియు విశ్వబ్రాహ్మణ నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# దేశవ్యాప్తంగా 2841 మంది క్రీడాకారులు ఖేలో ఇండియా అథ్లెట్లుగా ఎంపిక: శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:ఖేలో ఇండియా స్కీమ్ "స్పోర్ట్స్ కాంపిటీషన్ అండ్ టాలెంట్ డెవలప్‌మెంట్" కాంపోనెంట్ కింద, అథ్లెట్లు ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ ఛాంపియన్‌షిప్‌లు / ఓపెన్ సెలక్షన్ ట్రయల్స్‌లో వారి ప్రదర్శన ఆధారంగా ఖేలో ఇండియా అథ్లెట్లుగా ఎంపిక అయ్యారు. ఇంకా, నేషనల్ స్పోర్ట్స్ టాలెంట్ సెర్చ్ పోర్టల్ ద్వారా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సాయ్ ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడానికి ఒక వేదికను అందిస్తుంది, దీనిలో దేశానికి ప్రయోజనాలు ఉన్న ప్రాధాన్యత కలిగిన క్రీడా విభాగాల్లో ఉన్నాయి. గుర్తించిన క్రీడాకారులు జాతీయ/అంతర్జాతీయస్థాయికి ఎదగడానికి, రాణించడానికి వివిధ శిక్షణా సౌకర్యాలలో అనుభవజ్ఞులైన కోచ్‌ల మార్గదర్శకత్వం ఉంటుంది.

ప్రస్తుతం, ఖేలో ఇండియా స్కీమ్ కింద 2841 మంది క్రీడాకారులు దేశవ్యాప్తంగా 21 క్రీడా విభాగాల్లో ఖేలో ఇండియా అథ్లెట్లుగా ఎంపికయ్యారు.

# మహిళా శ్రామిక శక్తికి అత్యధికంగా ఉపాధి కల్పిస్తున్న వాటిలో పర్యాటక రంగం ఒకటి: శ్రీ జి. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, డిసెంబర్ 22:మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడానికి మహిళా ఉద్యోగులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి ప్రభుత్వం వివిధ నియంత్రణ , స్వచ్ఛంద చర్యల ద్వారా పారిశ్రామిక యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతోంది.

పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఈ రోజు రాజ్యసభ లో ఒక లిఖిత పూర్వక సమాధానంలో ఈ విషయాన్ని తెలిపారు.

పర్యాటక రంగం లో పనిచేసే వారు అధికంగా అసంఘటిత, సీజనల్ గా, వేర్వేరు చోట్ల పనిచేసేవారు కావడం వల్ల పర్యాటక పరిశ్రమ శ్రామిక శక్తి వివిధ సవాళ్లను ఎదుర్కొంటోంది. పర్యాటక పరిశ్రమ మహిళా ఉద్యోగులకు అతిపెద్ద ఉపాధి కల్పన రంగాలలో ఒకటి. మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడానికి మహిళా ఉద్యోగులకు అనుకూలమైన వాతావరణాన్ని అందించడానికి ప్రభుత్వం వివిధ నియంత్రణ , స్వచ్ఛంద చర్యల ద్వారా పరిశ్రమ వాటాదారులతో నిమగ్నమైంది.

భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖల నిర్వహణ చట్టాలలోని వివిధ నిబంధనలు మహిళా ఉద్యోగులకు భద్రత, సమాన అవకాశాలు, అనుకూలమైన పనివాతావరణాన్ని కల్పిస్తాయి. వీటిలో ఇవి ఉన్నాయి:

## మహిళా కళాకారులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా వారికి శిక్షణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:కాయిర్ బోర్డ్ ద్వారా మంత్రిత్వ శాఖ కేంద్ర రంగ పథకమైన కోయిర్ వికాస్ యోజన యొక్క కాంపోనెంట్ 'స్కిల్ అప్‌గ్రేడేషన్ ఢ మహిళా కోయిర్ యోజన' కింద దేశవ్యాప్తంగా వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలను అమలు చేస్తోంది. కోయిర్ వికాస్ యోజన కింద నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలలో, స్కీమ్ మహిళా కోయిర్ యోజన (ఎంసిఐ) మహిళా కళాకారులకు మాత్రమే శిక్షణ నిస్తుంది.

కొబ్బరి పొట్టును ప్రాసెస్ చేసే ప్రాంతాలలో గ్రామీణ మహిళా కళాకారులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో కాయిర్ రంగంలో మహిళా కళాకారుల సాధికారత కోసం కోయిర్ బోర్డు ద్వారా ఎంసిఐ అమలు చేయబడుతుంది. తద్వారా గ్రామీణ మహిళా కళాకారులకు పెద్ద ఎత్తున ఉపాధికి అవకాశం కల్పించడంతో పాటు జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. పథకం యొక్క ప్రధాన లక్ష్యాలు క్రింది విధంగా ఉన్నాయి:

సూపర్‌వైజర్లు/ బోధకులు/ కళాకారుల కేడర్‌లోని సిబ్బంది చేతివృత్తుల వారికి శిక్షణ ఇవ్వడం మరియు కొబ్బరి పరిశ్రమ అభివృద్ధికి నైపుణ్యం కలిగిన మానవ శక్తిని అందించడం.

కొబ్బరి కార్మికుల నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారా సాంప్రదాయేతర ప్రాంతాలకు సాంకేతికతను బదిలీ చేయడంలో సహాయం అందించడం.

పిఎంఈజీపీ నుండి స్పిన్నింగ్ పరికరాలు/కాయిర్ ప్రాసెసింగ్ మెషినరీలను కొనుగోలు చేయడానికి ఎంసిఐ శిక్షణ పొందిన మహిళా కళాకారులకు సహాయం చేయడం.

అట్టడుగు స్థాయిలో ఉన్న కార్మికులలో నాణ్యత స్పృహను పెంపొందించడం మరియు ప్రామాణిక నాణ్యమైన ఫైబర్, నూలు మరియు ఉత్పత్తులను ఉత్పత్తి చేసే సరైన పద్ధతులపై వారికి అవగాహన కల్పించడం.

దేశంలో రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతాల వారీగా ఎంసిఐ స్కీమ్ ప్రస్తుత అమలు స్థితి క్రింది విధంగా ఉంది:

## 733 ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానాలు 413 ప్రత్యేక పోస్కో కోర్టులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:ఫాస్ట్ ట్రాక్ కోర్టుల (ఎఫ్‌టీసీల) ఏర్పాటు మరియు దాని వ్యవహారాలతో సహా ఈ తరహా కోర్టులను ఏర్పాటుకు సంబంధించిన అంశం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి వస్తుందని కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ కిరణ్ రిజిజూ అన్నారు. మంత్రి ఈరోజు రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ అవసరం, వనరులను బట్టి ఇలాంటి కోర్టుల ఏర్పాటు హైకోర్టు సంప్రదింపులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. హైకోర్టులు అందించిన సమాచారం ప్రకారం 2017 తర్వాత మరో 242 ఎఫ్‌టీసీలు ఏర్పాటు చేయబడ్డాయి (31.12.2017 నాటికి 596 ఎఫ్‌టీసీలు ఉన్నాయి. ఈ సంఖ్య 31.10.2022 నాటికి 838లకు పెరిగింది). గౌరవ సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ఆదేశాలను అనుసరిస్తూ అత్యాచార కేసులు మరియు పోక్సో చట్టానికి సంబంధించిన కేసుల సత్వర విచారణ, పరిష్కారానికి 31 రాష్ట్రాలు/యూటీలలో 389 ప్రత్యేకమైన పోస్కో కోర్టులతో సహా 1023 ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల (ఎఫ్.టి.ఎస్.సి) ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం అక్టోబర్, 2019లో కేంద్ర ప్రాయోజిత పథకాన్ని ప్రారంభించింది. క్రిమినల్ లా (సవరణ) చట్టం 2018 మరియు 25.7.2019 నాటి సుయో మోటో 1/2019 మేరకు ఈ చర్య చేపట్టడం జరిగింది. తొలత ఈ పథకం ఏడాది కాలానికి మాత్రమే ఉంది. ఇప్పుడు ఇది 31.03.2023 వరకు కొనసాగించబడింది. హైకోర్టుల నుండి అందిన సమాచారం ప్రకారం, 413 ప్రత్యేక పోక్సో కోర్టులతో సహా 733 ఎఫ్‌టీఎస్‌సీలు 28 రాష్ట్రాలు/యుటీలలో పని చేస్తున్నాయి. పథకం ప్రారంభించినప్పటి నుండి ఆయా కోర్టులు మొత్తం 1,24,000 కేసులను పరిష్కరించాయి. 31.10.2022 నాటికి 1,93,814 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

## నిరుపేద ఆడపిల్లలకు వరం కల్యాణ లక్ష్మి : ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, డిసెంబర్ 23:పేదింటి ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి పథకం వరంగా మారిందని పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో పెద్దపల్లి మండలంలోని 199 మంది లబ్ధిదారులకు 1,98,98,084 రూపాయల షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ? ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి నిరుపేద కుటుంబంలో పెద్ద కొడుకు పాత్రను పోషిస్తూ షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి ద్వారా లక్షా 116 రూపాయలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రఘువీర్ సింగ్, జడ్పీటీసీ బందారి రామ్మూర్తి, ఎంపీపీ బండారి స్రవంతి-శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాజయ్య, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పట్టణాధ్యక్షుడు, ఉప సర్పంచ్ లు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.







బ్లాక్ సిగ్నేచర్
దళిత సాహిత్య వ్యాసాలు
పుస్తకావిష్కరణ సభ
26-12-2022 సోమవారం సాయత్రం 5:00 గం॥లకు మినీ కాన్ఫరెన్స్ హాల్ రవీంద్రభారతి - హైద్రాబాద్.
సభాధ్యక్షులు : -
డా॥ జి.వి రత్నాకర్
ప్రొఫెసర్. హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ హింది, మౌలానా ఆజాద్, నేషనల్ యూనివర్సిటీ.
ముఖ్యఅతిథులు :-
జూలూరు గౌరీ శంకర్
తెలంగాణా సాహిత్య అకాడమీ అధ్యక్షులు
డా॥ బన్నా అయిలయ్య
ప్రిన్స్‌పాల్, ఆర్ట్స్ & సైన్సు కాలేజ కాకతీయ యూనివర్సిటి, వరంగల్. బ్లాక్ సిగ్నేచర్ స్వీకర్త
గౌరవ అతిథి :-
డా॥ మామిడి హరికృష్ణ
తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు.
విశిష్ట అతిధులు :-
డా॥ దార్ల వెంకటేశ్వరరావు
ప్రొఫెసర్, తెలుగు శాఖ అధ్యక్షులు, యూనివర్సిటీ ఆఫ్ హైద్రాబాద్
ఏనుగు నరసింహారెడ్డి, కవి. రచయిత
ప్రధాన వక్త :-
సంగిసెట్టి శ్రీనివాస్
కవి, రచయిత, పరిశోధకులు, విమర్శకులు.
మూలరచయిత :-
శ్రీ భూతం ముత్యాలు, కవి, రచయిత.
రచయిత స్పందన :
వేము రాములు
వందన సమర్పణ :
డా॥ గంజికుంట్ల రామారావు
అందరూ ఆహ్వానితులే
తేజ ప్రచురణలు, మధిర.


## వైఎస్సార్ జిల్లాలో జగన్ మూడు రోజుల పర్యటన.. కమలాపురంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

అమరావతి: డిసెంబర్ 23:కమలాపురం బహిరంగసభలో సీఎం జగన్ పర్యటించారు. కాగా కమలాపురం నియోజకవర్గంలో పలు ప్రారంభోత్సవాలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. కమలాపురంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం.. దేవుడు ఆశీస్సులతో అందరికీ మంచి చేస్తున్నా.. వైఎస్సార్ జిల్లాకు కృష్ణా నీటిని తీసుకురావడానికి మహానేత వైఎస్సారే కారణం.. గాలేరు-నగరిని తీసుకొచ్చేందుకు వైఎస్సార్ ఎంతో కృషి చేశారు.. మహానేత వైఎస్సార్ కృషితోనే గండికోట ప్రాజెక్టును పూర్తి చేశాం.. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టులు నిలిచిపోయాయి..

గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ జిల్లాలో మూడు రోజులపాటు (డిసెంబర్ 23, 24, 25) పర్యటిస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం సీఎం జగన్ వైఎస్సార్ కడప జిల్లాకు చేరుకున్నారు. జిల్లాలో మూడు రోజుల పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టులు నిలిచిపోయాయి .. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు జగన్. రూ. 550 కోట్లతో బ్రహ్మంసాగర్ లైనింగ్ పనులు చేపట్టాం..మేం వచ్చాకే చిత్రావతి ప్రాజెక్టులో నీటిని నిల్వ చేశాం.. కొప్పర్తిలో ఇండస్ట్రియల్ పనులకు శంకుస్థాపన చేశాం.. ఇండస్ట్రియల్ పార్క్ పూర్తయితే 2 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు.

## పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేసే మ్యూజికల్ ఈవెంట్ను నిర్వహించనున్న పెట్రోలియం మంత్రిత్వశాఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:పెట్రోలియం , సహజవాయు మంత్రిత్వశాఖ , డాన్స్ టు డీ కార్బనైజ్ పేరుతో ఒక డాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఇందులో డాన్స్ ద్వారా ఉత్పత్తి చేసిన ఇంధనంతో ఎలక్ట్రిక్ వాహనాలను చార్జి చేస్తారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని 2022 డిసెంబర్ 23న న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద గల నేషనల్ స్టేడియం లో నిర్వహిస్తారు. రానున్న ఫిబ్రవరిలో బెంగళూరులో నిర్వహించనున్న ఇండియా ఎ నర్జీ వారోత్సవాలకు ముందస్తుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నృత్యం ద్వారా సంగీతం ద్వారా సుస్థిర ఇంధనాలకు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించడం. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రత్యేకంగా స్టేజిని నిర్మిస్తారు. ఈ వేదికపై డాన్స్ కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎస్యువి, ఈ ఆటో రిక్షా ను చార్జి చేసుకోవచ్చు.

ఈ కార్యక్రమానికి కేబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, పెట్రోలియం, సహజవాయు మంత్రిత్వశాఖకు చెందిన అధికారులు, రాయబారులు, దౌత్యవేత్తలు,సిఇఓలు, ఎంపిక చేసిన పరిశ్రమలకు చెందిన సీనియర్ ఎగ్జిక్యూటివ్లు, ఈవీ వాహన తయారీ దారులు, ప్రముఖ ఎయిర్లైన్ సంస్థల అధికారులు, రక్షణరంగంలోని చమురు పిఎస్యు ల అసోసియేట్స్, సరిహద్దు భద్రతా సంస్థలు, రైల్వేలలోని పిఎస్యు అసోసియేట్స్, పిఎస్యు క్రీడాకారులు, చమురు పిఎస్యు లకు చెందిన సీనియర్ అధికారులు హాజరవుతారు.

2070 నాటికి నెట్ జీరో ఎమిషన్స్ లక్ష్యాన్ని సాధించాలన్న ఇండియా లక్ష్యాన్నితెలియజేసేందుకు ఈ ఈవెంట్ ఎంతో ఉపయోగపడనుంది. ఒకవైపు దేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటూ, ఇంధన అవసరాలు పెరుగుతూన్న దశలో భవిష్యత్తు కోసం బాధ్యతాయుత ఇంధన వనరుల వినియోగం, ఇంధన వ్యవస్థల పరివర్తనను దృష్టిలో ఉంచుకుంటూ నెట్ జీరో ఎమిషన్ లక్ష్యాలను మన దేశం సాధించనుంది.

## కేంద్ర వైఖరికి నిరసనగా కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా



కరీంనగర్, డిసెంబర్ 23:కేంద్ర వైఖరిని నిరసిస్తూ అన్ని జిల్లా కేంద్రాల్లో మహా ధర్నాలు నిర్వహించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట రైతాంగం ఆందోళన నిర్వహించింది.

ఈ ధర్నాకు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు వేలాదిగా రైతాంగం తరలి వచ్చింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. కరీంనగర్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ల కనుమల్ల విజయ, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్‌తోపాటు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు.

## మరొక ఫీజు ప్లాజాను ఏర్పాటు చేయడానికి రాయితీదారునికి అనుమతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:నేషనల్ హైవేస్ ఫీజు (రేట్ల నిర్ధారణ మరియు సేకరణ) నిబంధనలు, 2008 ప్రకారం జాతీయ రహదారులపై ఫీజు ప్లాజాలను ఏర్పాటుచేయడం జరుగుతుంది. నిబంధనల ప్రకారం ఒక జాతీయ రహదారి విభాగం మరియు అదే దిశలో ఒక ప్లాజాకు 60 కిలోమీటర్ల దూరంలో మరో ప్లాజాను ఏర్పాటు చేయకూడదు. ఒక జాతీయ రహదారి విభాగం మరియు అదే దిశలో ఒక ప్లాజాకు 60 కిలోమీటర్ల దూరంలో మరో ప్లాజాను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని సంబంధిత అధీకృత అధికారి భావించినప్పుడు దీనికి గల కారణాలను రాతపూర్వకంగా నమోదు చేసి 60కిలోమీటర్ల దూరంలో మరొక ఫీజు ప్లాజా ను ఏర్పాటు చేయడానికి రాయితీదారునికి అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. శాశ్వత వంతెన, బైపాస్ లేదా సొరంగం వినియోగం కోసం ఫీజు వసూలు చేయడానికి మాత్రమే ఫీజు ప్లాజా మరొక ఫీజు ప్లాజా నుండి60 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయవచ్చు. ఫీజు ప్లాజా ఏర్పాటు కోసం 60 కిలోమీటర్ల దూరం ప్రమాణం నేషనల్ హైవేస్ ఫీజు (రేట్లు మరియు సేకరణ) నిబంధనలు, 2008 తర్వాత అమలులోకి వచ్చింది. మునుపటి జాతీయ రహదారుల ఫీజు నిబంధనలు, 1997 లో ఇలాంటి ప్రమాణాలు లేవు.జాతీయ రహదారి 66 పై హేమజాడి, సూరత్కల్ వద్ద 10.86 కిలోమీటర్ల పరిధిలో రెండు ఫీజు ప్లాజాలు ఉన్నాయి. సురత్కల్ ఫీజు ప్లాజా దాని ప్రభావ పొడవును హేమ్జాడి ఫీజు ప్లాజాతో విలీనం చేయడం ద్వారా మూసివేయబడింది. 60 కిలోమీటర్ల దూరం ప్రమాణాల కారణంగా కర్ణాటక రాష్ట్రంలో మరే ఇతర ఫీజు ప్లాజా మూసి వేయబడలేదు. అరవై కిలోమీటర్ల పరిధిలో పనిచేసే ఫీజు ప్లాజాలు జాతీయ రహదారుల రుసుము (రేట్ల నిర్ణయం మరియు సేకరణ) నిబంధనలు, 2008 మరియు వర్తించే జాతీయ రహదారుల ఫీజు నిబంధనలు, 1997 ప్రకారం ఏర్పాటు చేయబడతాయి.

2021 ఫిబ్రవరి 15/16 అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చేలా జాతీయ రహదారులపై ఫీజు ప్లాజా అన్ని లైన్లను ఫీజు ప్లాజా ఫాస్టాగ్ లైన్ గా ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం, జాతీయ రహదారులపై ఫీజు ప్లాజాల వద్ద ఎక్కువ భాగం ఎలక్ట్రానిక్ ఫీజు కలెక్షన్ వ్యవస్థ ద్వారా ఫీజులు వసూలు చేయడం జరుగుతోంది. దాదాపు 97% ఫీజులు ఎలక్ట్రానిక్ ఫీజు రూపంలో వసూలు అవుతున్నాయి. ఫీజు ప్లాజాల వద్ద ఎలక్ట్రానిక్ ఫీజు సేకరణ ద్వారా జరుగుతున్న యూజర్ ఫీజు వివరాలు ఇండియన్ హైవే మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్ఎంసిఎల్) వెబ్సైట్ ద్వారా పబ్లిక్ డొమైన్ లో అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారాన్ని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ లోక్ సభకు లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు

## ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ స్కాన్ మరియు షేర్ సేవ ద్వారా ఆసుపత్రులలో వేగంగా ఓపీడీ నమోదు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ స్కాన్ మరియు షేర్ సేవ ద్వారా ఆసుపత్రులలో వేగంగా ఓపీడీ నమోదు చేసుకునే సౌకర్యాన్ని జాతీయ ఆరోగ్య సంస్థ అందుబాటులోకి తెచ్చింది. 2022 అక్టోబర్ నెలలో ఢిల్లీలో ఒక ఆసుపత్రిలో ప్రయోగాత్మకంగా ప్రారంభమైన ఈ సౌకర్యం ప్రస్తుతం దేశంలో 18 రాష్ట్రాల్లో అమలు జరుగుతోంది.

ఈ సౌకర్యం కింద 200 కి పైగా ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రారంభమైన 75 రోజులు పూర్తి అయ్యే సమయానికి ఈ సౌకర్యం ద్వారా లక్ష మందికి పైగా రోగులు ప్రయోజనం పొందారు. ఓపీడీ సేవలు పొందేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎక్కువ శ్రమ లేకుండా వేగంగా పూర్తి కావడంతో రోగుల సమయం ఆదా అవుతోంది. సౌకర్యం ఉపయోగించి రోగులకు మెరుగైన సేవలు అందించే అంశంలో కర్ణాటక, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి.

రోగులు తమకు నచ్చిన ఏదైనా ఆరోగ్య అప్లికేషన్‌ను (ఃఊం యాప్, ఆరోగ్య సేతు యాప్, ఇఎజీఅజీటీవ, ఆఖీతీవటఈజీబవ, ఃజీతీజీతీ ఊవజీశ్రీబిష్ట్ర, ఖజీమిఓ వంటివి) ఉపయోగించి సౌకర్యం అందుబాటులో ఉన్న ఆసుపత్రి/ఆరోగ్య సేవా కేంద్రానికి చెందిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో పొందుపరిచిన తమ వివరాలు అందించడానికి వీలవుతుంది. పేరు, సంరక్షకుని పేరు, వయస్సు, లింగం, చిరునామా, మొబైల్ నెంబర్ మొదలైన వివరాలు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నుంచి నేరుగా హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఊఓమీ)తో పంచుకోవడం ద్వారా డిజిటల్ నమోదు అవుతుంది. రోగి తన ఔట్ పేషెంట్ స్లిప్‌ని సేకరించడానికి మరియు వైద్యుడిని సందర్శించడానికి కౌంటర్‌ను సందర్శించవచ్చు.

సౌకర్యం వివరాలను జాతీయ ఆరోగ్య సంస్థ సీఈ డాక్టర్. ఆర్ ఎస్ శర్మ వివరించారు. " ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రభుత్వం ఇంటర్-ఆపరేబిలిటీని వ్యవస్థను అభివృద్ధి చేసి ఆరోగ్య సంరక్షణ సేవలు రోగులకు సులభంగా వేగంగా అందేలా చర్యలు అమలు చేస్తోంది. స్కాన్ ఢ షేర్ సౌకర్యం వల్ల దేశంలో వేలాది మంది రోగులకు రోజూ సహాయం చేసే సౌకర్యం . ఈ తక్షణ రిజిస్ట్రేషన్ సేవలు అమలు చేయడానికి జాతీయ ఆరోగ్య సంస్థ దేశవ్యాప్తంగా వివిధ ఆసుపత్రులతో కలిసి పని చేస్తోంది. భాగస్వామ్య ఆరోగ్య సౌకర్యాలు వినియోగదారు ఎంచుకున్న అప్లికేషన్ మరియు ఊఓమీ మధ్య సాధారణ ఇంటర్-ఆపరేబిలిటీ ద్వారా, ఆసుపత్రులు మరియు రోగులు ఇద్దరూ ప్రయోజనం పొందుతారు' అని డాక్టర్ శర్మ తెలిపారు.

జాతీయ ఆరోగ్య సంస్థ అందుబాటులోకి తెచ్చిన ద్వారా ఓపీడీ రిజిస్ట్రేషన్ సులువుగా, ఎలాంటి సమస్యలు లేకుండా, ఖచ్చితంగా పనిచేస్తుంది. . ఈ ప్రక్రియ రోగికి తనంతట తానుగా రిజిస్టర్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. రిజిస్ట్రేషన్ కోసం ఎక్కువ సమయం క్యూలలో నిలబడకుండా చేస్తుంది. ఇది రోగులకు తక్షణ మరియు నిజమైన ప్రయోజనాన్ని అందించడమే కాకుండా వారి ఆరోగ్య అవసరాలకు డిజిటల్ పరిష్కారాలను ఆమోదించేలా ప్రోత్సహిస్తుంది.

స్కాన్ ఢ షేర్ సేవ ద్వారా ఓపీడీ టోకెన్ ఉత్పత్తికి సంబంధించిన అప్‌డేట్‌లు ఃఆఓ పబ్లిక్ డ్యాష్‌బోర్డ్ - ష్ట్రబిబిజూబ:// టజీబష్ట్రఎనీజీతీట.జీఎటఎ.ఇనీల.తిని/జీఎటఎ/ లో 'హెల్త్ ఫెసిలిటీ టోకెన్ జనరేటెడ్' ట్యాబ్ క్రింద అందుబాటులో ఉన్నాయి

## జల జీవన్ మిషన్ అమలులో ఎంపీలు/ ఎన్నికైన ప్రతినిధుల పాత్ర

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:దేశంలోని ప్రతి గ్రామీణ కుటుంబానికీ 2024 నాటికి పంపు నీటి కనెక్షన్ ద్వారా తాగు నీటిని అందించేందుకు భారత ప్రభుత్వం రాష్ట్రాల భాగస్వామ్యంతో ఆగస్టు 2019 నుంచి జల్ జీవన్ మిషన్ (జెజెఎం)- హర్‌ఘర్ జల్‌ను అమలు చేస్తోంది.

అంతేకాకుండా, స్థానిక సమూహాలను సమీకరించడం, గ్రామీణ ఆవాసాలకు పైపు నీటి సరఫరాకు హామీ ఇచ్చే చేసేందుకు పార్లమెంటు సభ్యుల(ఎంపి)/ ఎంపికైన ప్రతినిధులు పోషించగల కీలక పాత్రను గుర్తిస్తూ, జల్ జీవన్ మిషన్‌ను నిజమైన ప్రజా ఉద్యమంగా, జన ఆందోళనగా మార్చడంలో వారి పాత్రను శక్తిమంతం చేసేందుకు జల్‌జీవన్ మిషన్ అమలులో కొన్ని ప్రొవిజన్లను చేశారు.

అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకూ, అంశాలలో ఎంపీల పాత్రను విస్తారంగా వివరిస్తూ, సూచనలను జారీ చేసింది. జిల్లా జలఢ పారిశుద్ధ్య మిషన్ (డిడబ్ల్యుఎస్ఎం) సమావేశాలలో ఎంపీలు పాల్గొనవచ్చునని, జిల్లాలలో సాధించిన పురోగతిపై త్రైమాసిక సమీక్షలలో పాల్గొనవచ్చునని, సమాజాన్ని కలుపుకుపోవడాన్ని ప్రోత్సహించడం, కేంద్ర ప్రాయోజిక కార్యక్రమ నిధులను కేంద్రీకృతం చేయడానికి ప్రాధాన్యతను ఇచ్చి, పథకాల అమలులో ఆటంకాలను పరిష్కరించడంలో వారు పాలుపంచుకోవచ్చని సూచించింది. ఈ విషయంలో జారీ చేసిన సూచనలను, సలహాలకు కట్టుబడి ఉండవలసిందిగా ఎప్పటికప్పుడు రాష్ట్రాలకు సలహాలను ఇస్తోంది.

ఈ సమాచారాన్ని జలశక్తి సహాయ మంత్రి శ్రీ ప్రహ్లాద్ సింగ్ పటేల్ గురువారం లోక్‌సభకు లిఖితపూర్వకంగా ఇచ్చిన జవాబులో వెల్లడించారు

## అందరికీ అందుబాటులో ఉండేలా గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:భారత ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్‌ను (గ్రామీణ్) ఖఎస్‌బీఎం(జీ)ఖ 2 అక్టోబర్ 2014 నుంచి ప్రారంభించింది. దేశ గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని గృహాలకు మరుగుదొడ్లను అందుబాటులో ఉంచడం ద్వారా గ్రామాలను బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) ప్రాంతాలుగా మార్చే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఎస్‌బీఎం(జీ) కింద, గ్రామీణ కుటుంబాల కోసం వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు (ఐహెచ్‌హెచ్‌ఎల్) నిర్మించడం జరిగింది, ఆ ఇంటి మహిళలు సహా అందరు కుటుంబ సభ్యులు ఉపయోగించుకుంటారు. ఆన్‌లైన్ సమీకృత నిర్వహణ సమాచార వ్యవస్థ (ఐఎంఐఎస్) ద్వారా రాష్ట్రాలు/యూటీలు ఇచ్చిన సమాచారం ప్రకారం, ఈ కార్యక్రమం కింద 11 కోట్లకు పైగా ఐహెచ్‌హెచ్‌ఎల్‌లు నిర్మించడం జరిగింది. దేశంలోని గ్రామాలన్నీ ఇప్పటికే ఓడీఎఫ్‌లుగా స్వయంగా ప్రకటించుకున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2022 ప్రకారం, దేశంలో, మహిళలు ఉన్న కుటుంబాలు సహా 95.4% గ్రామీణ కుటుంబాలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయి.

ఐహెచ్‌హెచ్‌ఎల్ నిర్మించడానికి స్థలం లేని కుటుంబాలకు, వలస జనాభా, పెద్ద సంఖ్యలో ప్రజలు ఉండే ప్రదేశాల్లో పారిశుద్ధ్య అవసరాల తీర్చడం కోసం, గ్రామ పంచాయతీలు సామూహిక మరుగుదొడ్లను నిర్మించేందుకు ఎస్‌బీఎం(జీ) మార్గదర్శకాలు అందించింది. అందరికీ సులభంగా అందుబాటులో ఉండేలా, తగిన నీటి లభ్యత ఉన్న అనువైన ప్రదేశంలో నిర్మించేలా మార్గదర్శకాలు ఇచ్చింది. సీఎస్‌సీలలో పురుషులు, మహిళలకు వేర్వేరుగా సౌకర్యాలు కూడా ఉండాలి. రాష్ట్రాలు/యూటీలు నివేదించిన ప్రకారం, ఈ కార్యక్రమం కింద 2.19 లక్షల సీఎస్‌సీలు నిర్మించడం జరిగింది.

కేంద్ర జల్ శక్తి శాఖ సహాయ మంత్రి శ్రీ ప్రహ్లాద్ సింగ్ పటేల్ ఇవాళ ఈ సమాచారాన్ని లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో తెలిపారు.

## టిటిడి ఈఓ(ఎఫ్ఎసి)గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ సింఘాల్



తిరుపతి, డిసెంబర్ 23: టిటిడి ఈఓ(ఎఫ్ఎసి)గా అనిల్ కుమార్ సింఘాల్ ఈరోజు శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం బంగారు వాకిలి వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. అదనపు ఈఓ(ఎఫ్ఎసి) వీరబ్రహ్మం వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఈఓ(ఎఫ్ఎసి) వీరబ్రహ్మం, జేఈఓ సదా భార్గవి కలిసి శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీవీఎస్వో నరసింహ

## కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు సీఎం జగన్ తీపికబురు..

అమరావతి: డిసెంబర్ 23:కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు సంబంధించి ముఖ్యమంత్రి వైయస్.జగన్ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉద్యోగార్థుల విజ్ఞప్తి మేరకు వయో పరిమితిని రెండేళ్లపాటు పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం వల్ల చాలా మంది ఈ ఉద్యోగాల కోసం పోటీపడేందుకు అవకాశం లభిస్తోంది. పలు పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు వీటి భర్తీకోసం పోలీస్‌శాఖ అక్టోబరు 20న నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో 6,100 కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి (మరో 411 ఎస్సై పోస్టులు కూడా నోటిఫికేషన్‌లో ఉన్నాయి). వయోపరితిని పెంచి తమకు కూడా అర్హత కల్పించాలంటూ కానిస్టేబుల్ ఉద్యోగార్థులు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులపై సీఎం అధికారులతో సమావేశమయ్యారు. వారికి అవకాశం కల్పించేలా రెండేళ్లపాటు వయోపరిమితి పెంచుతూ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.

## భారత్- చైనా కార్ప్స్ కమాండర్ స్థాయి 17వ రౌండ్ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:చైనా వైపు ఉన్న చుషుల్ - మోల్డో సరిహద్దు సమావేశ కేంద్రంలో 20 డిసెంబర్ 2022న ఇండియా- చైనా కార్ప్స్ కమాండర్ స్థాయి 17వ రౌండ్ సమావేశం జరిగింది. జులై 17, 2022న జరిగిన చివరి సమావేశం తరువాత సాధించిన పురోగతిపై, పశ్చిమ సెక్టార్‌లో ఎల్ఏసి వెంట సంబంధిత సమస్యల పరిష్కారంపై ఇరు వైపులా నిర్మాణాత్మకంగా అభిప్రాయాలు మార్పిడి చేసుకున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సాధ్యం చేసేందుకు, పశ్చిమ సెక్టార్‌లో ఎల్ఏసి వెంట శాంతిని, సామరస్యాన్ని పునరుద్ధరించేందుకు తోడ్పడేందుకై సాధ్యమైనంత త్వరగా ఇతర సమస్యలను పరిష్కరించేందుకై దేశ నాయకులు అందించిన మార్గదర్శనానికి అనుగుణంగా వారు స్పష్టమైన, లోతైన చర్చను నిర్వహించారు.

మధ్యంతర కాలంలో, పశ్చిమ సెక్టార్‌లో ప్రాంతంపై రక్షణను, స్థిరత్వాన్ని నిర్వహించి, కాపాడడానికి ఇరువర్గాలు అంగీకరించాయి. సైనిక, దౌత్యపరమైన ఛానెళ్ళ ద్వారా చర్చలను నిర్వహించేందుకు సన్నిహితంగా సంబంధాన్ని కలిగి ఉంటూ, సాధ్యమైనంత త్వరగా మిగిలిన సమస్యలపై పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని రూపొందించడానికి ఇరు పక్షాలూ ఒక అంగీకారానికి వచ్చాయి.

# ఈ నెల 20 లోపు పట్టాదార్ పాసు పుస్తకాలు కలిగిన వారు రైతుబంధు పొందుటకు అర్హులు

మెదక్, డిసెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): 2022–23 యాసంగి కి సంబంధించి ఈ నెల 20 లోపు పట్టాదార్ పాసు పుస్తకాలు కలిగిన వారు రైతుబంధు పొందుటకు అర్హులని జిల్లా వ్యవసాయాధికారి ఆశాకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శాకాలు జారీచేసిందని ఆమె తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 11,706 మంది రైతులు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు కలిగిఉన్నారని, వీరంతా జనవరి 7 లోగా ధరఖాస్తుతో పాటు భూమి పాస్ బుక్ జిరాక్స్ ౹ిలేదారి ౹ి ఓఖీా గారి డిజిటల్ సంతకం అయిన ఆా పేపర్ , ఆధార్ కార్డు జిరాక్స్, సేవింగ్స్ ఖాతా బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ వంటి వివరాలను సంబంధిత వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారికి అందజేయవలసినదిగా ఆమె సూచించారు. కాగా అంతకుముందు రైతుబంధు వచ్చి తమ విస్తీర్ణంలో మార్పులు చేర్పులు అయినవారు డాక్యుమెంట్స్ ను తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. రైతుబంధుకు సంబంధించిన డబ్బులు క్రాప్ లోన్ ఖాతాలో పడిన, బ్యాంకు ఖాతా క్లోజ్ అయి కొత్తగా సేవింగ్ బ్యాంకు ఖాతా తెరిచిన వివరాలను వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందజేసి ఖాతా వివరాలను మార్చుకోవలసినదిగా ఆమె సూచించారు. ఖాతాలు మార్చుకునే అవకాశముందని ఈ విషయాన్ని గమనించి ఖాతాలు మార్పు చెందినప్పుడు వెంటనే వివరాలు అందించి మార్చుకోవలసినదిగా ఆశాకుమారి రైతులకు సూచించారు.

# బీఎఫ్.7 వేరియంట్ భారత్‌లో పెద్దగా ప్రభావం చూపదు : డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 23: కరోనా మహమ్మారి మరోసారి చైనాను గడగడ వణికిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయా దేశాలు అప్రమత్తమయ్యాయి. ఒమిక్రాన్ బీఎఫ్.7 వేరియంట్‌ను అడ్డుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాయి. అయితే ఈ వేరియంట్ భారత్‌లో పెద్దగా ప్రభావం చూపదు అని ఏఐజీ(ఒబతిజీని ఎనిబబితిబిబీబివ నీట ఉజీబబితీనీవనిబివతీనీశ్రీనీణఎ) చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ఇవాళ మీడియాతో మాట్లాడారు. కొవిడ్ వ్యాప్తి చైనాలో ఉన్నంతగా భారత్‌లో వచ్చే అవకాశం లేదు అని స్పష్టం చేశారు. చైనాలో ఇచ్చిన టీకాలు అంత నాణ్యమైనవి కావు అని పేర్కొన్నారు. చైనా కొద్ది రోజుల క్రితం వరకు జీరో కొవిడ్ పాలసీ పాటించింది. ఇటీవలే ఆంక్షలు సడలించడంతో కేసులు పెరిగాయని పేర్కొన్నారు. బీఎఫ్.7 కేసులు భారత్‌లో అక్టోబర్‌లోనే వెలుగు చూశాయని గుర్తు చేశారు. బీఎఫ్.7 వేరియంట్ భారత్‌లో పెద్దగా ప్రభావం చూపదన్నారు. ఈ వేరియంట్ ఒక్కరి నుంచి 10 మందికి వ్యాపిస్తుందని తెలిపారు. ప్రస్తుతం దేశంలోని కరోనా కేసుల్లో 80 శాతం ఎక్స్‌బీబీ రకమే అని పేర్కొన్నారు. వచ్చే మూడేండ్ల వరకు ఏటా బూస్టర్ డోస్ తీసుకోవడం మంచిదని సూచించారు.

బీఎఫ్.7పై ఎలాంటి భయాందోళనలు అవసరం లేదు..

భారత్‌లో ఒమిక్రాన్ స్ట్రెయిన్ సబ్ వేరియంట్ బీఎఫ్.7పై ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని సీనియర్ శాస్త్రవేత్త, బెంగళూర్‌కు చెందిన టాటా ఇనిస్టిట్యూట్ ఫర్ జెనెటిక్స్ అండ్ సొసైటీ (టిగ్స్) డైరెక్టర్ రాకేష్ మిశ్రా పేర్కొన్నారు. మన జనాభాపై దీని తీవ్రత పెద్దగా ఉండబోదని, అయితే ప్రజలు విధిగా మాస్కులు ధరించి, జనసమ్మర్ధ ప్రదేశాలకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. కాగా, నూతన సంవత్సర వేడుకలు ఆపై పండుగల సీజన్ కోసం కొవిడ్ నూతన మార్గదర్శకాలను ఆరోగ్య మంత్రిత్వ శాఖ జారీ చేయనుంది.

ఈ మార్గదర్శకాలపై మన్సుఖ్ మాండవీయ రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులతో సంప్రదింపులు జరుపుతారు. మరోవైపు న్యూ కొవిడ్ వేవ్ ముంచెత్తనుందనే భయాల నడుమ కేంద్రం గురువారం అంతర్జాతీయ విమాన ప్రయాణీకుల కోసం నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే వారికి స్క్రీనింగ్ నిర్వహించాలని, వైరస్ లక్షణాలున్నవారిని క్వారంటైన్‌కు తరలించాలని అధికారులను ఆదేశించింది. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ప్రజలు విధిగా మాస్కులు ధరించాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని కోరింది.

# టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ బాధ్యతలు స్వీకరణ

తిరుపతి, డిసెంబర్ 23:టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ శుక్రవారం శ్రీవారి ఆలయంలో అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆలయంలోని రంగనాయకుల మండపంలో బంగారు వాకిలి వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. అదనపు ఈవో వీరబ్రహ్మం సింఘాల్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

టీటీడీ ఈవో ధర్మారెడ్డి కుమారుడు గుండెపోటుతో మరణించడంతో ఆయన జనవరి 2 వరకు సెలవులో ఉన్నారు. దీంతో ఆయన స్థానంలో అనిల్ కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తిరుమలలో 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 30 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 63,145 మంది భక్తులు దర్శించుకోగా 22,411 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.4.39 కోట్లు వచ్చిందని తెలిపారు. కాగా ఈరోజు సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ రామసుబ్రహ్మణ్యం దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.

# బహుభాషా కోవిదుడు పీవీ నర్సింహరావు .. బండి సంజయ్

హైదరాబాద్, డిసెంబర్ 23:తెలుగు తేజం, బహుభాషా కోవిదుడు మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనియాడారు. స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 18వ వర్ధంతిని పురస్కరించుకుని కరీంనగర్ లోని తన కార్యాలయంలో పీవీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? హైదరాబాద్ సంస్థాన విమోచన ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన నాయకుడు పీవీ నర్సింహారావు అని స్మరించుకున్నారు. స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, భారత ప్రధానమంత్రిగా ఎన్నో కీలక బాధ్యతలు చేపట్టిన పీవీ నర్సింహారావు తెలంగాణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముద్దు బిడ్డకావడం గర్వకారణమన్నారు. ఆ మహనీయుడికి తెలంగాణ ప్రజల తరపున ఘన నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.

# జాతీయ రైతు దినోత్సవం.. లక్షన్నర మంది రైతులతో మాట్లాడిన కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 23: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా లక్షన్నర మంది రైతులతో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సంభాషించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన కేటీఆర్, రైతన్నల కోసం, వ్యవసాయ రంగం బలోపేతం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించి, అన్నదాతల కోసం పనిచేస్తున్న తమ ప్రభుత్వానికి ఎప్పటిలాగానే అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రైతులతో మాట్లాడిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అనేక వ్యవసాయ కార్యక్రమాల గురించి కేటీఆర్ వివరించారు.

**రైతుబంధు అన్నదాతకు ఆత్మబంధువు..**

దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతన్నల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం వినూత్నమైన కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తీసుకువచ్చామన్నారు కేటీఆర్. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని నమ్మే కేసీఆర్? దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు ఊహించేందుకు కూడా సాహసించని రైతుబంధు కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. రైతుబంధుతో అన్నదాతకు ఆత్మబంధువుగా నిలుస్తూ ఎకరానికి ఏడాదికి రూ.10 వేల చొప్పున తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడి సాయం చేస్తుందని కేటీఆర్ తెలిపారు. రైతుబంధుతో ఇప్పటి వరకు 9 విడతల్లో రూ. 57,882 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమచేశామన్నారు. 10వ విడత నిధులు రూ. 7,600 కోట్లు ఈ నెలాఖరు నుండి పంపిణీ చేస్తామన్నారు. రైతుబంధు సుమారు 66 లక్షల మంది తెలంగాణ రైతులకు లబ్ధి కలుగుతుందన్నారు కేటీఆర్. అప్పురూపంలో కాకుండా పెట్టుబడి రూపంలో తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా అన్నదాతలకు ఆర్థిక సహాయం చేసిన తొలి ముఖ్యమంత్రి దేశంలో కేసీఆర్ ఒక్కరే అన్నారు. రైతుబంధు విజయంతో కేంద్ర ప్రభుత్వంతో సహా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ స్ఫూర్తిగా రైతుబంధు లాంటి పథకాన్ని చేపట్టిన విషయాన్ని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు.

**రైతు బీమా ఒక గొప్ప భరోసా..**

రైతు బీమాతో రైతన్నలకు ఒక గొప్ప భరోసాను అందించిన మానవీయ సర్కారు తమదని కేటీఆర్ పేర్కొన్నారు. రైతుల తరుపున ప్రభుత్వమే బీమా ప్రీమియంను చెల్లించి దురదృష్టవశాత్తు చనిపోయిన రైతు కుటుంబాలకు రూ. 5 లక్షలు ఇస్తూ భరోసాను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు సుమారు 94 వేల రైతు కుటుంబాలకు రూ. 4700 కోట్ల బీమా పరిహారం చెల్లించామన్నారు.

**గ్రామీణ వ్యవస్థకు ఆదరవు చెరువే..**

తెలంగాణ ఏర్పాటుకు ముందు రైతన్నలు, వ్యవసాయ రంగ పరిస్థితులు ఘోరంగా ఉండేవన్న కేటీఆర్, సంక్షోభంలో చిక్కుకున్న వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కాయకల్ప చికిత్స చేశారని చెప్పారు. తెలంగాణ గ్రామీణ వ్యవస్థకు ఆదరువు చెరువే అన్న సత్యాన్ని గుర్తించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆరే అన్న కేటీఆర్? సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురయిన చెరువులకు స్వరాష్ట్రంలో "మిషన్ కాకతీయ"తో ప్రాణంపోశారని చెప్పారు. మిషన్ కాకతీయతో తెలంగాణలోని 27,625 చెరువులకు పునర్వైభవం వచ్చిందన్నారు. ఫలితంగా లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందని చెప్పారు.

**కేసీఆర్ సంకల్ప సిద్ధికి పాలమూరు ప్రత్యక్ష సాక్ష్యం..**

సమైక్య రాష్ట్రంలో పెండింగ్‌లో పడ్డ ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసి కాళేశ్వరం లాంటి నూతన ప్రాజెక్టులతో తెలంగాణను ఒక సజీవ సాగునీటి క్షేత్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు కేటీఆర్. తెలంగాణ సాగునీటి రంగ విజయాలతో కేసీఆర్ అంటే కాలువలు చెరువులు రిజర్వాయర్లు అన్న తీరుగా అర్థం మారిందన్నారు. ఒకప్పుడు కరువుకు కేరాఫ్ అడ్రస్ గా వలసలతో వలపోసిన మహబూబ్ నగర్ జిల్లా ఇవాళ పచ్చగా మారి కేసీఆర్ సంకల్ప సిద్ధికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచిందన్నారు.

**రైతు పక్షపాతి ప్రభుత్వం..**

కేసీఆర్ పట్టుదల, చిత్తశుద్ధితో సమైక్య రాష్ట్రంలో దండుగలా ఉన్న వ్యవసాయం తెలంగాణలో పండగగా మారిందన్నారు. విద్యుత్, సాగునీటి సౌకర్యాలు మెరుగుపరచడంతో లక్షలాది అదనపు ఎకరాలు సాగులోకి వచ్చి తాగు, సాగునీటికి కొరత లేకుండా కడుపునిండా నీళ్లు దొరుకుతున్నాయన్నారు కేటీఆర్. 2014లో 68 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న తిండిగింజల ఉత్పత్తి ఇవాళ రికార్డ్ స్థాయిలో మూడున్నర కోట్ల మెట్రిక్ టన్నులకు పెరిగిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని రైతు సర్కార్ కే ఈ ఘనత సాధ్యమైందన్నారు. పండించిన ధాన్యాన్ని కొనమని కేంద్రం మొండికేస్తే? వేలాది కోట్ల రూపాయలతో పండిన ప్రతీ గింజను కొన్న రైతు పక్షపాతి ప్రభుత్వం తమదని కేటీఆర్ తెలిపారు.

**దేశంలోనే అత్యధికంగా ఆహార ధాన్యాలను పండిస్తున్నాం..**

వ్యవసాయ సంక్షోభాన్ని తట్టుకోలేక పంట పొలాల్లోనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి నుంచి ఈరోజు దేశంలోనే అత్యధికంగా ఆహార ధాన్యాలను పండిస్తూ అన్నపూర్ణగా తెలంగాణ మారిందన్నారు కేటీఆర్. సాలీనా పెరుగుతున్న ఆహార ధాన్యాల ఉత్పత్తికి అనుగుణంగా నిల్వ సామర్థ్యాన్ని కూడా పెంచామన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు నాలుగు లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న గోదాముల సామర్థ్యాన్ని 24 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు.

**గతంలో ఆరు గంటల కరెంట్‌తో అరిగోస పడ్డ రైతు..**

2014కు ముందు కరెంటు కోతలు, దొంగ రాత్రి కరెంటు సరఫరాతో రైతన్నలు బోరు బావుల దగ్గర ప్రాణాలు పోగొట్టుకున్న దుస్థితి ఇవాళ రాష్ట్రంలో లేదన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటుతో రైతుల ముఖాల్లో సంతోషం వెల్లివిరుస్తుందన్నారు. నాణ్యమైన కరెంటు ఇవ్వడంతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి కోతలు ఏర్పడడం లేదన్న కేటీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌తో పాటు దేశంలోని ఏ రాష్ట్రంలోనూ 24 గంటలు వ్యవసాయ విద్యుత్తు ఎక్కడ లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆరు గంటల కరెంటుతో అరిగోస పడ్డ రైతన్నకు సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత, నాణ్యమైన కరెంటును అందిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. రూ. 36,703 కోట్లతో విద్యుత్ రంగంలో మౌలిక వసతులను కల్పించి సాలీనా దాదాపు రూ 10,500 కోట్ల వ్యయంతో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కరెంటు అందిస్తుందన్నారు కేటీఆర్.

**రైతు వేదికలు.. ఒక అపూర్వ విజయం..**

తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర వ్యవసాయ ముఖచిత్రం సంపూర్ణంగా మారిపోయిందన్నారు కేటీఆర్. అన్నదాతలను సంఘటితపరిచి, వారిని చైతన్యపరచడానికి ప్రతీ 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటుచేసి, ఒక్కో క్లస్టర్‌కు ఒక రైతువేదిక లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రూ. 572 కోట్లతో 2601 రైతువేదికలను తమ ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైతు సంక్షేమం విషయంలో ఇదొక అపూర్వ విజయం అన్నారు.

**అన్నదాతలు అండగా ఉండాలి..**

రైతన్నల సమగ్ర సంక్షేమం, అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న కేటీఆర్, తెలంగాణ ఏర్పాటు తర్వాత జరిగిన ప్రతీ ఎన్నికలోనూ రైతాంగం తమకు మద్దతుగా నిలిచిందన్నారు. భవిష్యత్తులోనూ రైతన్నల ఆశీర్వాదం తమకు ఉంటుందన్న ప్రగాఢ విశ్వాసాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు. రైతే ముఖ్యమంత్రిగా ఉన్న తమ ప్రభుత్వానికి అన్నదాతలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రైతన్నల మద్దతుతో భవిష్యత్తులోనూ వ్యవసాయ రంగాన్ని మరింత ఉన్నత స్థితికి తీసుకువెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కేటీఆర్ చెప్పారు.

# క్రీడారంగంలోనూ తెలంగాణ ముందంజ : మంత్రి శ్రీనివాస్ గౌడ్




కరీంనగర్, డిసెంబర్ 23: తెలంగాణ విద్యా, వైద్యంతో పాటు క్రీడారంగంలోనూ ముందంజలో ఉందని రాష్ట్ర క్రీడల అభివృద్ధి, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ తో కలిసి పర్యటించారు. అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ తోపాటు స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన వాలీబాల్ కోర్టును మంత్రులు ప్రారంభించారు. అనంతరం మానేరు రివర్ ఫ్రంట్ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ క్రీడా పాఠశాల సమీపంలో స్టేడియం నిర్మాణానికి రూ. కోటి నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాకు ఒక మెడికల్ కళాశాలతో దేశ ప్రజలకు వైద్యం చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై పార్లమెంట్ లో విపక్ష ఎంపీలే ప్రశంసిసున్నారని చెప్పారు.

కేసీఆర్ కు కరీంనగర్ జిల్లాపై ప్రత్యేకాభిమానం ఉందని వెల్లడించారు. కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్ తో కరీంనగర్ కు పర్యాటక శోభ సంతరించుకుంటుందన్నారు. క్రీడల్లో రాణిసున్న క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తామని, రాబోయే రోజుల్లో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# కేంద్రం కక్షపూరిత విధానాన్ని విడనాడాలి : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్, డిసెంబర్ 23:తెలంగాణ పట్ల కేంద్రం అవలంభిస్తున్న కక్షపూరిత విధానాన్ని విడనాడాలని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో మంత్రి ఆధ్వర్యంలో రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా ప్రొఫెసర్ జయశంకర్ సర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. త్వరలోనే దేశానికి బీజేపీ పీడ విరగడ అవుతుందని, సీఎం కేసీఆర్ సారథ్యంలో వివిధ పార్టీలతో కలిసి కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్రం కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. దీనిని జీర్ణించుకోలేక మోదీ ప్రభుత్వానికి కడుపు మంటగా ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఇతర రాష్ట్రాల్లో చేపల ఆరబోతకు కల్లాల నిర్మాణం జరుగుతుంటే తెలంగాణలో రైతులు పంట ఆరబెట్టేందుకు నిర్మించుకున్న కల్లాలకు నిధులు ఇవ్వబోమని అనడం తెలంగాణపై వివక్షకు నిదర్శనమని అన్నారు. నిర్మల్ జిల్లాలో రూ. 12 కోట్లతో 19 వేల కల్లాలను నిర్మించుకున్నారని, ఇప్పుడు వాటికి నిధులు ఇవ్వమంటే రైతులు ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, రేఖా శ్యాంనాయక్, జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి రెడ్డి, రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం రైతులతో కలిసి ఎమ్మెల్యేలు, నాయకులు అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతి పత్రం అందజేశారు.

# ఎన్ఎల్‌సి ఇండియా హాస్పిటల్‌లో అత్యాధునిక కార్డియాక్ సెంటర్‌కు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:ఎల్ఎల్‌సి ఇండియా హాస్పిటల్‌లో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌తో కూడిన కొత్త హై ఎండ్ కార్డియాక్ సెంటర్‌ను ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ సిఎండి శ్రీ రాకేష్ కుమార్ ప్రారంభించారు.

తమిళనాడులోని కడలూరు జిల్లాలో ఉన్న ఏకైక అధునాతన క్యాథ్ ల్యాబ్ ఇది. ఎన్ఎల్‌సి ఇండియా హాస్పిటల్ మరియు వాటాదారులచే సూచించబడిన రోగులకు కార్డియాలజీ ఔట్ పేషెంట్ సేవలు మరియు ఇన్‌పేషెంట్ చికిత్సను ఈ కేంద్రం అందిస్తుంది. కరోనరీ యాంజియోగ్రామ్, ఎమర్జెన్సీ మరియు ఎలక్టివ్ కరోనరీ పెరిఫెరల్ యాంజియోప్లాస్టీ, పేస్-మేకర్ ఇంప్లాంటేషన్ వంటి చికిత్సలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.

అన్ని వైద్యపరమైన అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి కేంద్రం సన్నద్ధమవుతుంది. క్యాథ్ ల్యాబ్ అన్ని సౌకర్యాలతో (3 ఈఆర్, 6 సిసియు, 2 రికవరీ, 5 వార్డులు, 6 సెమీ ప్రైవేట్ మరియు 3 సింగిల్ రూమ్ బెడ్‌లు) 25 పడకల కార్డియాక్ సౌకర్యంతో ఏర్పాటు చేయబడింది. వచ్చే నెల నాటికి ఈ సదుపాయం పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది.

నెయ్‌వేలి టౌన్‌షిప్ ఏరియాలో ఐపీ ఆధారిత నిఘా వ్యవస్థ ప్రాజెక్ట్‌ను సెంట్రల్ కంట్రోల్ రూమ్‌లో శ్రీ కుమార్ ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా నెయ్‌వేలి టౌన్‌షిప్‌లో భద్రతను మెరుగుపరచడం ఈ వ్యవస్థ యొక్క లక్ష్యం. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 13.40 కోట్ల వ్యయంతో 322 బుల్లెట్ కెమెరాలు మరియు 14 ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ కెమెరాలు, వ్యూహాత్మక మరియు కీలకమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయబడ్డాయి.

# కే జి బి వి పాఠశాలలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ మ్యాథ్స్ డే

చౌటుప్పల్, డిసెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); మ్యాథ్స్ డే పురస్కరించుకొని చౌటుప్పల్ కేజీబీవీ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి ఎస్ వి జి ఫౌండేషన్ అధ్యక్షుడు పాల కూర్ల మురళి, స్పెషల్ ఆఫీసర్ కే భవాని అధ్యక్షతన నేషనల్ మ్యాథమెటిక్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి ఎస్ వి జి ఫౌండేషన్ అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ, శ్రీనివాస్ రామానుజన్ ని ఆదర్శంగా తీసుకొని గొప్ప వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులకు మంచి మాటలు చెప్పారు, ఎస్ఓ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆటల్లో ప్రతిభ కనబరచాలని విద్యపై ఏకాగ్రత పెంచుకోవాలని తెలిపారు, విద్యార్థినులకు విద్యకు కావలసిన ఆర్థిక సహాయం అందిస్తాము అని తెలిపారు. నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా పాఠశాలలో స్పీచెస్, క్విజ్, సాంగ్స్, టాలెంట్ టెస్ట్, రైటింగ్, మోడల్ ఎక్స్ ప్లానేషన్, రంగోలి కాంపిటీషన్స్, గణిత పదుసలు డ్రాయింగ్, వంటి కార్యక్రమాలు నిర్వహించారు, అందులో గెలుపొందిన విద్యార్థినులకు ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్టాఫ్ కే సునీత,పి వనిత జ్యోతి, సల్మా సుల్తానా, నజ్లత్ సుల్తానా,టి ప్రమీల, పి ఎస్ వి జి ఫౌండేషన్ సభ్యులు ఎస్ తనుశ్రీ, కావ్య విద్యార్థినులు పాల్గొన్నారు

# గుజరాత్‌లో భారీ కృష్ణుడి విగ్రహం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్



అహమ్మదాబాద్ డిసెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సంస్కృతి.. సంప్రదాయాలకు భారత్ కేరాఫ్ గా నిలుస్తోంది. విదేశీయులు సైతం మన సంప్రదాయాలకు ముగ్ధులై మనల్ని ఫాలో అయ్యేందుకు ఇష్టపడుతుంటారు. ముఖ్యంగా భారత్ కు వచ్చే పర్యాటకులకు మనదేశంలోని ఆధ్యాత్మిక ఆలయాలు.. ఇతర ప్రాంతాలను చూసేందుకు మక్కువ చూపుతుంటారని అందరికీ తెల్సిందే..!కేంద్రం.. ఆయా రాష్ట్రాలు సైతం ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. ఇందులో భాగంగానే ఆలయాలు.. విగ్రహాలను సైతం ఇటీవలి కాలంలో ప్రభుత్వాలు ముందుండి పనులు చేస్తున్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం అయోధ్య రామమందిరం నిర్మాణానికి తన వంతు సహకారం అందించింది.తాజాగా గుజరాత్ ప్రభుత్వం ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. ద్వారకా జిల్లాలోని దేవభూమి ద్వారకా కారిడార్ ప్రాంతంలో భారీ కృష్ణుడి విగ్రహం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హృషికేష్ పటేల్ తెలిపారు.ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి విగ్రహానికి సంబంధించిన మొదటి దశ పనులు 2023 సెప్టెంబర్లో ప్రారంభించాలని క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి హృషికేష్ పటేల్ వివరించారు. దేవభూమి ద్వారకా కారిడార్లో ద్వారకాధీష్ ఆలయంలో త్రీడీ ఇమ్మర్సివ్ ఎక్స్పీరియన్స్ జోన్.. శ్రీమద్ భగవద్గీత అనుభవ క్షేత్రాన్ని సైతం అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.గుజరాత్ లోని పలు ఆధ్యాత్మిక కేంద్రాలకు దేవ భూమి ద్వారకా కారిడార్ను నిలయంగా మార్చడం ద్వారా పశ్చిమ భారతదేశంలోనే ఈ క్షేత్రం అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా మారే అవకాశం ఉందన్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ అతిపెద్ద కృష్ణుడి విగ్రహానికి సంబంధించిన పనులు చేపడుతామన్నారు.ఈ ప్రాజెక్టు మొదటి దశలో పురాతన ద్వారక నగరానికి సంబంధించిన అవశేషాలను ప్రజలు తిలకించేలా గ్యాలరీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తుందని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో గుజరాత్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

# ఘనంగా మంత్రి చెల్లుబోయిన జన్మదిన వేడుకలు

విశాఖపట్టణం డిసెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); విశాఖ సాగరతీరంలో బీసీ సంక్షేమ శాఖ సమాచార సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.నగరంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం బీచ్ రోడ్ లో కార్యాయంలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిదిగా ,ఏపీ బీసీ కమిషన్ సభ్యులు పక్కిదివాకర్ గారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖపట్నం అధ్యక్షుడు డబ్బీర్ కుమార్ స్వామి విశాఖ నగర బీసీ వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు శ్రీమతి సత్యాల సాగరిక వెంకట్ రాష్ట్ర బీసీ కార్యదర్శి వారణాసి అన్నాజీరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు.అనంతరం ఏపీ బీసీ కమిషన్ సభ్యులు పక్కిదివాకర్ మాట్లాడుతూ సిఎం జగన్ క్యాబినెట్ లో మంత్రిగా కొనసాగుతున్న మంత్రి వేణుగోపాల కృష్ణ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత స్థాయి పదవులలో కొనసాగి బీసీల అభ్యుదయానికి కృషి చెయ్యాలని ఆకాక్షించారు.బలహీర వర్గాలకు ఉన్నత పదువులను ఇచ్చి గౌరవించిన ఘనత ఏపీ సిఎం జగన్ కు దక్కుతుందని అన్నారు.బీసీల అభ్యున్నతికి ఉన్నత స్థాయిలో అధ్యయన కమిటీని వేసి 56 కార్పొరేషన్లకు చైర్మన్లు,700 డైరెక్టర్లతో బీసీల అభివృద్ధికి జగన్ ఎనలేని కృషిని అందిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల సార్థికారతకు జగన్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నా రని,మరో 30 ఏళ్ల పాటు జగన్ ముఖ్యమంత్రిగా కొనసాగాలని,తద్వారా బీసీలతో పాటు అన్నీ వర్గాల ప్రజలు అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.గత ప్రభుత్వ హాయంలో బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని,కానీ సిఎం జగన్ బీసీలకు వెన్నుదండుగా నిలిచి వారి అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో ,బీసీ ప్రధాన కార్యదర్శి వెంకట్,బీసీ సెల్ ప్రసిడెంట్ సూర్య ప్రకాష్,బీసీ సంఘం నాయకులు దమ్ము నాగేశ్వరావు,పాటోజు ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గోన్నారు.

# అమీన్ పీర్ దర్గాను దర్శించుకోవడం అదృష్టం.. సీఎం జగన్

అమరావతి: డిసెంబర్ 23: మత సామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న అమీన్ పీర్ దర్గాను సందర్శించడం తన అదృష్టంగా, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈరోజు మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కడప అమీన్ పీర్ (పెద్ద దర్గా) దర్గాను సందర్శించి ప్రభుత్వ లాంఛనాలతో పూల చాదర్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, కడప నగర పాలక కమిషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ? మత సామరస్యానికి ప్రతీక అయిన కడప అమీన్ పీర్ దర్గాను సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆనంద పరవశులయ్యారు. ఈ దర్గా ఖ్యాతి, మహిమలు, ప్రపంచ వ్యాప్తంగా పరిమళిస్తున్నాయంటే కులమత తేడాలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా భాగస్వామ్యం కావడమే ప్రధాన కారణమన్నారు. తను పుట్టిన సొంత జిల్లాలో ఇలాంటి మహత్తరమైన, మహిమాన్వితమైన దర్గా ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## నేడు 75వ అమృత మహోత్సవాల సందర్భంగా ప్రసంగించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 23:రాజ్‌కోట్‌లోని శ్రీ స్వామి నారాయణ్ గురుకులంలో 75వ అమృత మహోత్సవాల సందర్భంగా 2022 డిసెంబరు 24న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు. ఈ మేరకు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో ఆయన వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా పాల్గొంటారు.

రాజ్‌కోట్ సంస్థానంలో గురుదేవులు శాస్త్రీ మహారాజ్ శ్రీ ధర్మాజీవన్ దాస్‌జీ స్వామి శ్రీ స్వామినారాయణ్ గురుకులాన్ని 1948లో ఏర్పాటు చేశారు. అటుపైన శాఖోపశాఖలుగా విస్తరించిన ఈ గురుకులం నేడు ప్రపంచవ్యాప్తంగా 40కిపైగా శాఖలు కలిగి ఉంది. వీటిలో 25,000 మందికిపైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ విద్యా సంస్థల్లో పాఠశాల నుంచి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకూ విద్యనందిస్తారు

## నెక్లెస్ రోడ్‌లో ఘనంగా చరణ్ సింగ్ జన్మదిన వేడుకలు

**-రైతు దినోత్సవం,రైతు ఆత్మా గౌరవ జండా పండుగ**
**-కౌలు రైతులను అన్ని విధాల ఆదుకోవాలి**
**-పండించే రైతులకు రుణాలు ఇవ్వాలి**
**-రైతులకు పెట్టుబడితో పాటు గిట్టుబాటు ధరలు కల్పించాలి**
**-జనవరి 26 వరకు రైతు ఆత్మగౌరవ పండుగ జెండా పండుగ**
**-రైతుల నినాగాలతోమారు మ్రోగిన సంజీవయ్య పార్క్**



హైదరాబాద్ డిసెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హైదరాబాద్ రైతు పితామహుడు మాజీ ప్రధాన మంత్రి చరణ్ సింగ్ జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ రైతు హక్కుల సాదన సమితి ఆధ్వర్యం లో నెక్లెస్ రోడ్ లోని సంజీవయ్య పార్క్ లో గల ఎత్తైన జాతీయ జండా ఆవరణలో రైతు దినోత్సవం,రైతు ఆత్మా గౌరవ జండా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలలనుండి వందలాది మంది తెలంగాణ రైతు హక్కుల సాదన సమితి ప్రతినిధులు, రైతులు, హాజరైనారు.కార్యక్రమానికి మొదట చరణ్ సింగ్ చిత్రపటం వద్ద జ్యోతి ని వెలిగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పింయించారు.ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ భూమి లేని వారికి భూమి ఇవ్వాలని, కౌలు రైతులను అన్ని విధాల ఆదుకోవాలని, పండించే రైతులకు రుణాలు ఇప్పించాలని,.అనంతరం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు పెట్టుబడితో పాటు గిట్టుబాటు ధరలు కల్పించాలని, డిసెంబర్ 23 వ తేదిని జాతీయ రైతు దినంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు .రైతు ఆత్మగౌరవ పండుగ జెండా పండుగను గ్రామ మండల జిల్లా స్థాయిలో జనవరి 26వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెండు నెలల్లో రెండు వేల మంది సభ్యులు చేరడం రైతుల పట్ల , రైతు సమస్యల పట్ల వారికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమనమన్నారు. రైతు ఆత్మగౌరవ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడానికి ఈ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం మంజులత రెడ్డి మాట్లాడుతూ రైతులను రాజ్యాంగ బద్ధంగా దళాల చేతిలో మోసపోకుండా సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేసారు. భూమి అమ్ముకుంటే గాని కారు ఆడపిల్ల పెళ్లిచేని దుస్థితి నేడు దేశంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మాభిమానాలతో బ్రతికే రైతులు పండించిన పంటకు గిట్టుబాటుదర రాక అప్పులతో ఆకలి చావులు తప్పడం లేదని పేర్కొన్నారు. సబితా రెడ్డి మాట్లాడుతూ అందరికీ భోజనం పెట్టి రైతు గిట్టుబాటుదర రాక చివరకు అప్పులతో ఆత్మహత్యలు పాల్పడే పరిస్థితి నెలకొంది అన్నారు. దళారి వ్యవస్థను రూపుమాపాలని రైతు అంటేనే నేటి సమాజం ఇరిటేజ్ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రైతును పక్కన పెట్టుకొని సెల్ఫీలు దిగే రోజు రావాలని, అందుకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. రైతును రాజుగా చూడాలని నేటి ప్రపంచం ఉద్యోగాల మోజులో పడి అన్నం పెట్టే రైతులు మరచిపోడమే కాకుండా తాను రైతు బిడ్డ చెప్పుకోవడానికి సిగ్గుపడే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం యాదయ్య యాదవ్ మాట్లాడుతూ రైతు అనుబంధ సంస్థలతో నియామకాలు చేపట్టాలని ఎరువులు రూలు క్రిమిసంహారక మందులు సబ్సిడీపై అందజేయాలని ఏక మొత్తంలో రుణాలు మాఫీ చేయాలని రైతుబంధు కాదు పంటలకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో తలారి శ్రీనివాస్ శేషం శ్రీనివాస్ రెడ్డి,ఎస్.రఘుపతి,గుర్రం నర్సింహులు,నరేష్ కుమార్ రెడ్డి, శివ రాథోడ్,చిలుకురు మధుసూధన్,టి.ఉమా రాణి,ఎన్ విశ్వనాధం,సంపత్ గౌడ్,నర్సింగ్ రావు ముదిరాజ్,దీక్షేత్ రెడ్డి, యాదగిరి గౌడ్,సేవ నాయక్,ఉపేందర్ రెడ్డి, సుదాకర్ రెడ్డి, మంజులా రెడ్డి, మల్లికా, సభిత రెడ్డి, విజయ రెడ్డి, శ్రీలత రెడ్డి, మాధవి,గుప్తా విజయ రెడ్డి, వాణి రెడ్డి, పాండు గౌడ్, మధుసూదన్,లింగా రెడ్డి,నగేష్, కవిత,విజయ శ్రీలత , గిరి బాబు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల యువకుడికి దుబాయిలో భారీ లాటరీ

హైదరాబాద్, డిసెంబర్ 23:బతుకుదెరువు కోసం వెళ్లిన ఓ యువకుడికి భారీ లాటరీ తగిలింది. ప్రతి రూపాయి కోసం నిత్యం కష్టపడే ఆ యువకుడి జీవితాన్ని ఆ ఒక్క లాటరీ మార్చేసింది. రాత్రికి రాత్రే కోటీశ్వరుడు అయిపోయాడు.

జగిత్యాల యువకుడికి దుబాయ్‌లో రూ. 30 కోట్ల లాటరీ తగిలింది. అజయ్ స్వగ్రామం జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూరు. దుబాయ్‌లోని ఓ కంపెనీలో అజయ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. 30 దిర్హమ్స్‌తో రెండు లాటరీ టికెట్లను కొన్నాడు అజయ్. రూ. 30 కోట్ల లాటరీ తగలడంతో అజయ్ సంతోషంలో మునిగిపోయాడు.

## జమ్ముకశ్మీర్‌లో దారుణం.. తల్లిని, అడ్డొచ్చిన మరో ఇద్దరిని కొట్టిచంపిన మానసిక రోగి

శ్రీనగర్, డిసెంబర్ 23: జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో ఇవాళ దారుణం జరిగింది. అష్మకం ఏరియాకు చెందిన జావేద్ అహ్మద్ అనే మానసిక రోగి కన్నతల్లిపై విచక్షణారహితంగా దాడిచేశాడు. అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్రతి ఒక్కరిపై క్రూరంగా దాడికి పాల్పడ్డాడు. అతడి దాడిలో జావేద్ తల్లితోపాటు మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారు.

మృతుల్లో నిందితుడి తల్లి హాఫీజాతోపాటు గులాంనబీ, మొహమ్మద్ అమిన్ ఉన్నారు. ఇదే దాడిలో గాయపడిన మరో ఏడుగురిని స్థానికులు సమీప ఆస్పత్రిలో చేర్పించారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. జావేద్ అహ్మద్ ఉదయాన్నే మద్యం సేవించి వచ్చి తల్లితో గొడవకు దిగాడని స్థానికులు పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

తల్లిపై ఇష్టారీతిన దాడి చేస్తుండటంతో ఇరుగుపొరుగు అడ్డుకునే ప్రయత్నం చేశారని, దాంతో వారిపై కూడా దాడికి పాల్పడ్డాడని, ఇలా మొత్తం 10 మందిపై దాడి చేయగా ముగ్గురు మరణించారని, ఏడుగురు గాయాలతో ఆస్పత్రి పాలయ్యారని స్థానికులు పోలీసులకు వివరించారు. గాయపడిన వారిలో కూడా ఒకరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు చెప్పారు.

# ఖమ్మం సభతో విజయవంతంతో రాష్ట్ర మంత్రుల గుండెల్లో గుబులు

### - వేములవాడ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పులి రాంబాబు గౌడ్



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన టిడిపి సభకు ప్రజలు తరలి రావడం చూసి ఓర్వలేకనే రాష్ట్ర మంత్రుల గుండెల్లో గుబులు మొదలైందని వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ పులి రాంబాబు గౌడ్ అన్నారు. శుక్రవారం వేములవాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూటీడీపీ ప్రభుత్వహయాంలో ఉమ్మడి రాష్ట్రం హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధిని టీడీపీ జాతీయ అధ్యక్షుడునారా చంద్రబాబు నాయుడు ప్రస్తావించారని సభలో ఎ ఒక్కరిని వ్యక్తిగతంగా గాని, ప్రభుత్వంపై విమర్శలు చేయలేదని అన్నారు.మంత్రులు ఇక తమ పీఠాలకు ఎక్కడ ముప్పు వాటిల్లుతోందని వారంతా అభద్రతా భావంలో ఉండి చంద్రబాబుపై విమర్శలకు ముఠానాయకుల వారంతా విమర్శలకు దిగుతున్నా రనిమంత్రులపై మండిపడ్డారు ఇది ఆరంభం మాత్రమే అని రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా బహిరంగ సభలు ఏర్పాటు చేసి పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు అని అన్నారు.మంత్రి హరీష్ రావ్ ఎవరిది సవతిప్రేమో తెలంగాణ మొత్తం తెలుస్తుంది. మీకు మీ కుటుంబానికి అవసరం ఉన్నంతవరకు టిఆర్ఎస్ అవసరం తీరాక బి ఆర్ఎస్ మీ కుటుంబానికి అవసరం ఉన్నంతవరకు దళితుడు సీఎంఅవసరం తీరాక ముఖ్యమంత్రి కెసిఆర్ మీ కుటుంబానికి అవసరం ఉన్నంతవరకు తెరాస ముఖ్యమంత్రి ని కాంగ్రెస్లో వీలనం చేస్తాఅవసరం తీరాక కాంగ్రెస్ అంటే ఎవర్రా అంటావ్ మీ కుటుంబానికి అవసరం ఉన్నంతవరకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తా అంటావ్ అవసరం తీరాక వేము చెప్పాలే అధ్యక్షా అంటావ్ మీ కుటుంబానికి అవసరం ఉన్నంతవరకు రెండు లక్షల ఉద్యోగాలు అంటావ్ అవసరం తీరాక గన్ని ఉద్యోగాలు ఎవరైనా ఇస్తారా అంటావ్ ఇలాంటి దానిని సవతి ప్రేమ అంటారు గానీ తెలుగువాడు ఏక్కడున్న తల ఎత్తుకొని ఉండాలి అని సైబరబాద్,ఔటర్ రింగ్ రోడ్,ఇంటర్నేషల్ విమానాశ్రయం, శిల్పకళా వేదిక, స్టేడియంలు, పార్కులు,ఈ సేవ,చదువుకునే పిల్లలికి మధ్యాహ్న భోజనం,ఇంజినీరింగ్ కాలేజీలు ఇంకా ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో ఆయన పెంచిన చెట్ల నుండి వస్తున్నా పండ్లను తింటూ ఆయనని విమర్శిస్తే తెలుగుగడ్డ పై పుట్టిన ఎవ్వడు ఊరుకోరు జాగ్రత్త హరీష్ రావు ఒకే ఒక మీటింగ్ కి బి ఆర్ఎస్ పార్టీ భయం మొదలైందని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ టిడిపిపట్టణ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి ముంజ ఉమేందర్ గౌడ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి నందిపేట రమణ యాదవ్, టిడిపి బీసీ సెల్ కార్యదర్శులు గిన్నె రవి, వలి మొహమ్మద్, వేములవాడ టిడిపి మండల అధ్యక్షుడు రామస్వామి గౌడ్, చింతల రమేష్ చంద్రగిరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు




రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): పండుగల ద్వారా సంతోషం వెలువిరుస్తుందని తద్వారా సోదర భావాన్ని పెంపొందుతుంది. ఏసుక్రీస్తు శాంతికి చిహ్నామని, సుఖసంతోషాలకు నిలయమని, ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా , ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని శ్రీ చైతన్య స్కూల్ ఆర్ ఐ ముద్ర కోల రాజు అన్నారు శుక్రవారం వేములవాడ శ్రీ చైతన్య స్కూల్ కార్యాలయంలో పండుగ వాతావర్ణం వెల్లివిరిసే విధంగా ఘనంగా ఏర్పాటు చేసినటువంటి "క్రిస్మస్ తాత సంబరాలకు" ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్చేసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడు తూ క్రిస్మస్ దేశవిదేశాల్లో నూతన సంవత్సర ఆవిర్భావానికి సూచికగా ముందస్తుగా ఆకాశమే హద్దుగా విద్యుత్కాంతుల నడుమ, కేరింతల మధ్య బంధుజన ప్రీతితో అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ఏసుక్రీస్తు జననం సూచిస్తుందని మరియు ప్రేమ- అప్యాయతలకు ప్రతీక అని తెలుపుతూ ఈ పండుగ శాంతి ప్రపంచానికి నాంది పలుకుతుందని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు తెలిపినటువంటి " ఏసుక్రీస్తు జన్మవృత్తాంతంవారు ఆలపించిన గేయాలు ఆలోచిపంపజేశాయి. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం లక్ష్మణ్ రావు, ఆర్ఐ ముద్ర కోల రాజు, ప్రిన్సిపాల్ సుదీష్ కుమారి అధ్యాపకులకు, విద్యార్థులకు, సిబ్బందికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎన్ పి శేఖర్, ప్రైమరీ ఇంచార్జ్ సృజన, పి పి టి ఇంచార్జ్ మమత, ఏవో సుదీర్, పి ఈ టి సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో క్రిస్మస్ వేడుకలు




కరీంనగర్, డిసెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): పండుగల ద్వారా సంతోషం వెలువిరుస్తుందని తద్వారా సోదర భావాన్ని పెంపొందుతుంది. ఏసుక్రీస్తు శాంతికి చిహ్నామని, సుఖసంతోషాలకు నిలయమని, ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా , ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో పండుగ వాతావర్ణం వెల్లివిరిసే విధంగా ఘనంగా ఏర్పాటు చేసినటువంటి ''క్రిస్మస్ తాత సంబరాలకు" ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్చేసి అట్టహాసంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్మస్ దేశవిదేశాల్లో నూతన సంవత్సర ఆవిర్భావానికి సూచికగా ముందస్తుగా ఆకాశమే హద్దుగా విద్యుత్కాంతుల నడుమ, కేరింతల మధ్య బంధుజన ప్రీతితో అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ఏసుక్రీస్తు జననం సూచిస్తుందని మరియు ప్రేమ-అప్యాయతలకు ప్రతీక అని తెలుపుతూ ఈ పండుగ శాంతి ప్రపంచానికి నాంది పలుకుతుందని చెప్పారు.క్రైస్తవులు క్రమం తప్పకుండా ప్రవేశపెట్టినటు వంటి బోధనలను పాటించడం చాలా శుభపరిణామమని తెలియజేస్తూ వారానికి ఒకసారి వారు చేపట్టేటువంటి సామూహిక ప్రార్థనను లోక సంరక్షణకు చాలా ఉపయోగ పడే విధంగా ఉంటుందని కొనియాడారు. ఏసుక్రీస్తు జన్మించిన విధానం లోకానికే రక్ష లాంటిదని చెప్పారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అన్ని మతాలకు సమతూల్యంగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రిస్మస్ వేడుకలను సంబరంగా నిర్వహించకోవడం సువర్ణావకాశంగా పరిగణిస్తున్నామని తెలిపారు.

వేడుకలలో భాగంగా విద్యార్థులు తెలిపినటువంటి '' ఏసుక్రీస్తు జన్మవృత్తాంతంవారు ఆలపించిన గేయాలు ఆలోచిపంపజేశాయి.

ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని రెట్టింపు చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ధి సర్పంచ్ నవీన రాజు



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 22: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులైనఆగ్రామానికి చెందిన సిలివేణి రాధకు రూ.14,000 వేలు,హింగే కిష్టవ్వ రూ. 16,000 వేల చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ నవీన రాజు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయ నిధి దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధు నాతన వైద్యం సేవలను పొందేందుకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు నియోజకవర్గసమగ్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రమేష్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ , సిలువేని మల్లేశం, బి ఆర్ఎస్ పార్టీగ్రామశాఖ అధ్యక్షులు గడ్డం నరేష్,నాయకులు సోలింకి సత్తయ్య, ఇటిక్యాల రఘుపతి, గడ్డం తిరుపతి, కళ్యాణం లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ సోషల్ మీడియా అధ్యక్షులు సిలువేని రాజు, మాంజేడి వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు అందుబాటులోకి రానున్న కొత్త సూపర్ లగ్జరీ బస్సులు

### నేడు మంత్రి అజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం




ఖమ్మం, డిసెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): ప్రయాణికులకు వేగంగా సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) నిరంతరం కృషి చేస్తోంది. రవాణా రంగంలో వస్తోన్న మార్పులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ వినూత్న పద్ధతుల ద్వారా ప్రయాణికులకు చేరువ అవుతోంది. అందులో భాగంగానే ప్రయాణికుల సౌకర్యార్థం పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులను కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో యాజమాన్యం నూతన బస్సులను కొనుగోలు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.392 కోట్ల వ్యయంతో అధునాతనమైన 1016 కొత్త బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. మొదటి విడతలో భాగంగా 630 సూపర్ లగ్జరీ, 130 డీలక్స్, 16 స్లీపర్ బస్సులను టెండర్ల ద్వారా కొనుగోలుకు ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఈ బస్సులన్నీ మార్చి, 2023 నాటికి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై కొన్ని కొత్త సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం శనివారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కొత్త బస్సులను జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి టీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, రవాణా, రహదారి మరియు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, రవాణాశాఖ కమిషనర్ జ్యోతి బుద్ధా ప్రకాశ్ తోపాటు ఇతర ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

– ట్రాకింగ్ సిస్టం.. పానిక్ బటన్!

కొత్త సూపర్ లగ్జరీ బస్సులకు సాంకేతికతను జోడించడం జరిగింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బస్సుల్లో ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయం కల్పించడం జరుగుతుంది. వాటిని టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూం నకు అనుసంధానం చేయడం జరుగుతుంది. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురైతే పానిక్ బటన్‌ను నొక్కగానే టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూం నకు సమాచారం అందుతుంది. ఈ సమాచారం ద్వారా వేగంగా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారు. అలాగే, ప్రతి బస్సులోనూ సౌకర్యవంతమైన 36 రిక్లైనింగ్ సీట్లున్నాయి. ఎల్ఈడీ డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికుల భద్రతకు బస్సుల్లో సెక్యురిటీ కెమెరాల ఏర్పాటుతో పాటు ప్రతి బస్సుకు రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా కూడా ఉంటుంది. అత్యాధునికమైన ఫైర్ డిటెక్షన్ అండ్ అలారం సిస్టం(ఎఫ్ డీఏఎస్) ఏర్పాటు చేయడం జరిగింది. బస్సులో మంటల చెలరేగగానే వెంటనే ఇది అప్రమత్తం చేస్తుంది. ఉష్ణోగ్రత పెరిగిన అలారం ఆటోమేటిక్గా మోగుతుంది. అగ్నిప్రమాదాలు జరిగితే ఎఫ్డీఏఎస్ విధానం వల్ల వెంటనే చర్యలు తీసుకోవచ్చు. ఈ సూపర్ లగ్జరీ బస్సుల్లో సెల్ ఫోన్ ఛార్జింగ్ సదుపాయంతో పాటు వినోదం కోసం టీవీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## కంది శివారులో అక్రమ కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు.



సంగారెడ్డి డిసెంబర్ 23 నీటి నిజం ప్రతినిధి సంగారెడ్డి జిల్లా కంది మండలంలో ప్రభుత్వ భూమి అక్రమ కబ్జాలకు గురవుతుందని కంది మండల కేంద్రమైన కంది గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 615 – 616 లోగల భూమిలో గ్రామ సర్పంచ్, గ్రామ సెక్రటరీ టిఆర్ఎస్ నాయకుడు కాజా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ 100 గజాల్లో 120 గజాల్లో బెస్మెంట్లు కట్టి అమ్ముతున్నారని కంది గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఖాజాకురేశి వార్డ్ మెంబర్ సురేష్ ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ , సంబంధిత అధికారులు అక్రమ కబ్జాలను గుర్తించి వెంటనే తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఖాజాకురేశి వార్డ్ మెంబర్ సురేష్ కోరుతున్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ శుక్రవారం జీసస్ క్రైస్ట్ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు పాఠశాలలో క్రిష్టమస్ తాతను, క్రిస్మస్ ట్రీ ని తయారు చేసి, విద్యార్థులు తెల్లని వస్త్రాలంకరణలో వచ్చే ఎన్నో నృత్యాలతో పాఠశాలలో అందరిని ఆనందింపజేశారు. కొందరు విద్యార్థులు ఏసుక్రీస్తు యొక్క గొప్పతనం గురించి ప్రసంగించారు. పాఠశాల వాతావరణాన్ని కన్నుల పండుగగా అలంకరించారు.ఈ వేడుకలలో, పాఠశాల కరస్పాండెంట్ సన్నిధీ వెంకటకృష్ణ, ప్రధానోపాధ్యాయులు కళ్యాణ్ కుమార్, ఉపాధ్యాయ –బృంధం విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.